ANDHRA BHOOMI Phone: Editorial — 74803
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72344

Largest Circulated Telugu Daily Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd. H. 309

ఆంధ్రభూమి చందా రేట్లు

| | ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|---|
| సంవత్సరానికి | 40-00 | 44-00 | 50-00 |
| అర్ధ సంవత్సరానికి | 20-00 | 22-50 | 26-00 |
| మూడు నెలలకు | 10-00 | 11-50 | 18-25 |
| ఒక నెలకు | 3-30 | — | — |

వివరాలకు
సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం ప్ర.)

తిరిగి సమయాన్ని ఉపయోగించి అదనపు ఆదాయం పొందదలచిన వారికి సరఫరాకాలం మీ తిరిగి సమయాన్ని మాంచిట్ ఫండ్ పథకంలో సభ్యులను చేర్పించుటకు వినియోగించి పుష్కలముగా కమిషన్ సంపాదించండి!

ధనం సంపాదించండి!

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీసు : 41-887 838
ఆదిత్య సెంటర్ హైదరాబాద్-1
ఫోన్ : 46225

సంపుటి 7 : సంచిక 94 ★ సికిందరాబాద్ 4-1-1967 బుధవారం ★ 6 పేజీలు : 10 పైసలు

# సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ 'మధ్యేమార్గ' విధానాలే శరణ్యం

## రాష్ట్రంలో పార్టీ ఎన్నిక ప్రచారం ప్రారంభిస్తూ ప్రధాని ఉద్ఘాటన

### పరస్పర విరుద్ధమైన కార్యక్రమాలు ఏలు ప్రతిపక్షాలు సుస్థిరత చేకూర్చజాలవని ఇందిరాగాంధీ విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 3

భారతదేశ సర్వతోముఖాభివృద్ధి సాధనకు కాంగ్రెస్ అనుసరిస్తున్న "మధ్యేమార్గమే" దోహదం చేయగలదని ప్రధాని ఇందిరాగాంధీ నేడిక్కడ బ్రహ్మాండమైన బహిరంగ సభలో రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు

సంస్థలో అంతర్గత విభేదాలున్నప్పటికికూడా దేశంలో సుస్థిరతను నెలకొల్పి క్రమబద్ధంగా పురోగతికి హామీ పర్చడగలిగింది కాంగ్రెస్ ఒక్కటేనని ఆమె అన్నారు

దేశంలో అంతర్జాతీయ రంగంలోను కూడా కాంగ్రెస్ విధానాలు మాత్రమే జాతీయ ప్రయోజనాలను పరిరక్షించగలవని దేశ సాతంత్ర్యాన్ని పరిరక్షించడమేగాక, ప్రాదేశిక సమగ్రతను సైతం కాంగ్రెస్ కాపాడగలదని ప్రధాని హామీఇచ్చారు

కాంగ్రెస్ పాలనలో దేశం అనిచ్చిన్నంగా పురోగమిస్తున్నదని స్వాతంత్ర్యప్రాప్తి అనంతరం గడచిన రెండు దశాబ్దాల కాలంలో దేశం ఆర్థికంగాపురోగమించలేదనడం కాంగ్రెస్ కే కాక దేశానికి సైతం అవమానకరమని ప్రధాని అన్నారు.

మన వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి మహత్తరంగా పెరిగిందనీ ఈ రెండురంగాలలో నేడు దేశం ఎంతో పటిష్టంగా ఉన్నదని ప్రధాని అన్నారు

దేశ పురోగతి 1962 లో చైనా జరిపిన దాడి ఫలితంగా కుంటుపడినదని ప్రధాని అన్నారు. ఈ దాడి ఫలితంగా మన వనరులకు రక్షణావసరాలకు మరలించాలసి వచ్చిందనీ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవలసిన దేశానికి అది అనివార్యమని ప్రధాని అన్నారు.

తమ రాజకీయ ప్రయోజనాలకోసం మతాలను ఉపయోగించుకొని గొడవలు సృష్టిస్తున్న, దేశంలో శాంతికి విఘాతం కల్పిస్తున్న కొన్ని రాజకీయపార్టీల యత్నాలను గమనించాలని ప్రజలను, ప్రత్యేకంగా మహిళలను ప్రధాని హెచ్చరించారు. దేశంలో శాంతిలేకుండాఅభివృద్ధి సాధ్యం కాదని ఆమె చెప్పారు శాంతి లేనిచో దేశంలో ఫ్యాక్టరీలు నెలకొల్పలేమని వారి మగవారికి ఉద్యోగాలు కల్పించలేమని వారి సంతానం కోసం పాఠశాలలు నిర్వహించలేమని మహిళలు గుర్తించాలని ఆమె కోరారు.

దేశంలో ప్రతిపక్ష పార్టీలు బలంగా ఉన్నాయనీ వారి విధానాలు, కార్యక్రమాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయనీ అందువల్ల దేశంలో మన్నికత్వంగాని అభివృద్ధినిగాని అవి సాధిస్తాయని నమ్మడానికి వీలులేదనీ ఆమె చెప్పారు

కాంగ్రెస్ వారులందరూ మంచివారు కాదు అని అంగీకరించడానికి ఆమె వెనుకాడలేదు కాని ఇతరపార్టీలలోని వారంతా మంచివారు కాదని కూడా ఆమె చెప్పారు. కాంగ్రెస్ విధానాలు ఉత్తమమైనవైనా వాటి అమలులో మోసాలు, పొరపాట్లుజరిగాయి, అయినప్పటికి దేశ భవిష్యత్తును తీర్చిదిద్ద గలిగే గత చరిత్ర అనుభవం వ్యవస్థాగతమైన శక్తి ఒక్క కాంగ్రెస్ కే ఉన్నాయని గుర్తించాలని కూడాఆమె అన్నారు

కాంగ్రెస్ అభ్యర్థులకే వోటు చేయవలసిన ఆవశ్యకతను గురించి వాక్రుచెబుతూ, ప్రజల సహాయ సహకారాలు లేకుండా కాంగ్రెస్ కూడా అంతగా సాధించలేదని ఆమె చెప్పారు.

అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, ఆంధ్ర కాంగ్రెస్ లోని విభేదాలు ఎవరో ఒకరు తెచ్చినవి కాకపోయినా, అవి భార్యభర్తల మధ్యతగాదాల వంటివేనని అవి వర్ణించారు. వివిధ రకాల వ్యక్తులతో కూడిన విశాల సంస్థ కాంగ్రెసులో విభేదాలు పొడ మాపినా, అవి ప్రజాభీష్టాన్ని నెరవేర్చడానికి అడ్డు రాలేదని ఆయన అన్నారు. కొంత అలస్యంగా నైనా సరే తాను చేసిన వాగ్దానాలను అమలు చేయుగల సంస్థ కాంగ్రెస్ ఒక్కటేనని ప్రజలుగుర్తించారని ఆయన అన్నారు.

హైదరాబాద్ నగర కాంగ్రెస్

(మిగతా 8వ పేజీలో)

ప్రధాని ఇందిరాగాంధీ రాష్ట్రంలో పర్యటనకై వచ్చిన సందర్భంగా శివ తేదీవాడు జేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు స్వాగతమిచ్చినప్పటి దృశ్యం

## గోహత్యా నిషేధం కోరుతూ సభలో నినాదాలు

### అరుగురు అరెస్టు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 3

గోషామహాల్ స్టేడియమ్‌లో నేటి సాయంత్రం ప్రధాని ఇందిరా గాంధీ ప్రసంగం ప్రారంభించగానే బహిరంగ సభకు హాజరైన వారిలో కొంత మంది గోరక్షా నిషేధాన్ని కోరుతూ నినాదాలు చేసారు. హైదరాబాద్ నగరంలో ప్రదర్శనలు జరపడం ఇదే మొదటిసారి.

సభికులలో ఒక వర్గం వారుమాత్రమే నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిపి నప్పటికి. ప్రధాని అన్నట్టు సభలో బాగా కలవరం పుట్టింది.

నినాదాలు చేస్తూ అనవసరంగా గొంతు చించుకోవద్దని పక్కకు అంతా చూడడం కలిగించడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా సభకొనసాగి తీరుతుందని అంటూ ప్రధాని తన ప్రసంగం కొనసాగించారు

ఆందోళనలు చెదిరింపుల వల్ల సమస్య పరిష్కారం కాకపోగా, అవసరపు జాప్యం జరుగుతుందని ఆందోళనలు విరమించిన పక్షంలోసమస్యయీ పాటికే పరిష్కార మయ్యేదని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

గోహత్యా నిషేధం సమస్యపై

(మిగతా 8వ పేజీలో)

అనావృష్టికి గురియైన మన దేశ ప్రజలకు తోడ్పడండి
విరాళాలను నగదు రూపంలో కానీ వస్తురూపంలో కానీ
ప్రధాన మంత్రి
కరువు సహాయకనిధి
క్యాబినెట్ సెక్రటేరియట్
రాష్ట్రపతిభవన్, న్యూఢిల్లీ-4

## గోవధ నిషేధ సమస్యపై రాజీ ప్రయత్నాలలో ప్రతిష్టంభన

న్యూఢిల్లీ, జనవరి 3 పీటిఐ

గోరక్షా సమితి ప్రభుత్వం మధ్య అంగీకారం కుదర్చడానికి జరుగుతున్న ప్రయత్నాలలో ప్రతిష్టంభన ఏర్పడిందని తెలుస్తుంది

సమితి సర్వోన్నత స్థాయిలో ప్రభుత్వ దోరణిని పరిశీలించిందనీ, అది "అనుకూలంగానూ, వాస్తవికంగానూ" లేదని చెప్పడానికి విచారిస్తున్నామని సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

శ్రీ శంకరాచార్య, ప్రభుదత్త బ్రహ్మచారి పరిస్థితి విషమిస్తున్నందుకు సమితి ఆందోళన చెందుతున్నదని ఆయన చెప్పారు.

దేశమంతటా గోవధను నిషేధించే సమస్యను పరిశీలించడానికై ఒక కమిటీని నియమించాలన్న సూచనకు ప్రభుత్వం అనుకూలంగా లేదని భావిస్తున్నారు.

కమిటీ నియామకానికి ప్రభుత్వం అంగీకరించకపోవడానికి గల కారణం ప్రస్తుత పరిస్థితిలో ఎటువంటి ప్రాధాన్యమూలేని ఒక స్వల్ప విషయమేనని సమితి వర్గాల ద్వారా తెలుస్తోంది

ఈ సమావేశానికి ద్వారక, బదరీనాథ్ జగద్గురువులు, స్వామీకరపాత్రజీ, శ్రీ ఆర్. బజాజ్ హాజరయినారు.

## జాక్ రూబీ మృతి

డల్లాస్, (టెక్సాస్) జనవరి 3 (ఎ.ఎస్.పి)

కెన్నెడి హత్యకేసులో అనుమానితుడైన లీహార్వే ఓస్వాల్డ్‌ను బాహాటంగా పోలీసు స్టేషన్‌లోనే కాల్చివేసిన జాక్ రూబీ నేడు మరణించాడు.

నైట్‌క్లబ్ యజమాని అయిన రూబీ కాన్సర్ వ్యాధివల్ల పార్క్‌లాండ్ ఆసుపత్రిలో మరణించినట్లు విశ్వసనీయ వర్గాల వారు పేర్కొన్నారు.

ఆస్వాల్డ్ హత్యచేసిన నేరంపై విచారణలో రూబీని జైలు నుండి ఆసుపత్రికి ఇటీవల తీసుకువచ్చారు.

## గోవధ నిషేధానికి ప్రభుత్వం వ్యతిరేకంకాదు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 3 (పి.టి.ఐ)

గోవధ నిషేధం విషయంలో అధికసంఖ్యాకవర్గం అభిమతానికి ప్రభుత్వం వ్యతిరేకంకాదనీ, అయితే, ఆర్థికాంశాల దృష్ట్యా కూడా ఆ సమస్యను పరిశీలించవలసి ఉన్నదనీ ప్రధాని ఇందిరా గాంధీ నేడిక్కడ అన్నారు

గోవధ నిషేధ సమస్యను వోట్ల దృష్టితో ప్రభుత్వం పరిశీలించటంలేదు అని ఆమె అన్నారు "అదివోట్లకు సంబంధించిన సమస్యకాదు. ప్రతి సమస్యను అన్ని అంశాల దృష్ట్యా పరిశీలించవలసి ఉన్నది" అని ఆమె అన్నారు.

గోవధ నిషేధానికి ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకమే అయిఉంటే ఈ విషయంలో ఎట్టి వరగలు గైకొని ఉండేదే కాదు అని ఇప్పటికే పెక్కు రాష్ట్రాలు గోవధనిషేధానికి శాసనాలు చేశాయనీ ఆ చర్య ఇంకా గైకొనవలసిఉన్న రాష్ట్రాలు దారి కొద్ది మాత్రమే అనీ ప్రధాని వివరించారు.

ఈ విషయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకే వదలివేయబడినందున ఆందోళనలు జరపవద్దని ప్రభుత్వం పెక్కుసార్లు విజ్ఞప్తులు చేసింది.

—గోవధ నిషేధానికి శాసనాలు చేయవలసిందని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలను కోరింది "ఈ చర్యను కేంద్రం నుండి అమలు జరపటానికి వీలులేదు" అని ప్రధాని అన్నారు.

ఇక్కడికి చేరుకొన్న వెంటనే రాజభవన్‌లో పత్రికాప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆమె పైవిధంగా అన్నారు

నిరాహార దీక్ష విరమణకై జగద్గురు

(మిగతా 8వ పేజీలో)

## ప్రధాని మార్గంలో ఎన్. జి. వోల ప్రదర్శన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 3

నాండెడ్ ఎన్. జి. వోలు నేడు సచివాలయం ఎదుట రోడ్డు కు ఇరుప్రక్కల కారులు తీరి నిలబడి, జేగంపేట విమానాశ్రయం నుండి కారులో రాజభవన్‌కు వెళ్లుతున్న శ్రీమతి ఇందిరాగాంధీకి శుభాకాంక్షలు తెలిపారు వారు, తమకు కేంద్ర ప్రభుత్వ కరువు భత్యం కావాలని నినాదాలు చేసారు. విమానాశ్రయం నుండి ప్రధాని ప్రయాణం చేసిన 9 మైళ్ళ పొడవున రోడ్డుకు ఇరుప్రక్కల నిలబడిన పెక్కు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రధానికి వికసిత వదనులై కరతాళధ్వనులు చేస్తూ స్వాగతం చెప్పారు కొన్ని చోట్ల కారులుతిరి ఉన్న ప్రజానీకం నినాదాలు చేసారు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కారులో ముకుళిత హస్తాలై నిలబడి వున్నారు గృహనిర్వహణ శాస్త్రకళాశాల విద్యార్థినులకు ఆమె పెక్కు పూలదండలను బహూకరించారు. స్వల్ప వేతన వరులైన ప్రభుత్వ సిబ్బంది తమకు కేంద్ర ప్రభుత్వ కరువుభత్యం రెట్టింపు చేసి కు భత్యం ఇవ్వాలని నినాదాలు చేసారు.

## మేధాసంపద వృధా కాకుండా పరిశోధనకు అవకాశాల కల్పన

### భారతీయ శాస్త్రవేత్తల మహాసభను ప్రారంభిస్తూ ప్రధాని ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 3

భారతీయుల మేధాశక్తి విదేశాలకు కాక స్వదేశానికే ఉపయోగపడేరీతిలో మేధాశక్తి వృధాకాకుండా నివారించే నిమిత్తం శాస్త్రజ్ఞులకూ నిపుణులకూ పరిశోధనావకాశాలు కల్పించడం అవసరమని ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ అన్నారు

మనదేశంలోని మేధావులు సంపన్నమైన పశ్చిమ రాజ్యాలకు వెళ్ళి ఆ దేశ సాంకేతికాభివృద్ధికి మననిపుణులు తోడ్పడుతున్నారు. ఒక పక్కన మనమే అభివృద్ధి సాధనా కృషిలో పలుసమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో వాటిని పరిష్కరించవలసిన నిపుణులు అనిధంగా విదేశాలకు వెళ్ళడం అసంగతమైన విషయమని ప్రధాని అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో నేడు భారతీయ శాస్త్రజ్ఞుల సభ మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ ప్రధాని పై విధంగా అన్నారు. ఆమె రికార్డు రష్యా బ్రిటన్ ఫ్రాన్స్ పశ్చిమ జర్మనీ తదితర దేశాలకు చెందిన 40మంది శాస్త్రజ్ఞులతోసహా మొత్తం రెండు వేల మంది ప్రతినిధులు ఆ సభకు హాజరవుతున్నారు

మేధాశక్తి వృధావావడమనేది మొత్తం ప్రపంచానికి సంబంధించిన సమస్య. స్వదేశాలలో అవకాశాలు లేకపోవడంవల్ల పశ్చిమయూరప్ రాజ్యాలకు చెందిన శాస్త్రజ్ఞులు నిపుణులు కూడా అమెరికా, కెనడాలకువెళ్ళారు తమకు ఆసక్తికల ఒకానొక రంగంలో నైపుణ్యం సంపాదించే అవకాశాలువారికి అక్కడ లభించాయికూడా మేధాశక్తి ఆవిధంగా వృధాకాకుండా శాస్త్రజ్ఞులకు స్వదేశంలోనే సరియైన అవకాశాలు కల్పించడం అవసరమని ఆమె అన్నారు

దేశాభివృద్ధి కృషిలో విజ్ఞాన శాస్త్రానికి శాస్త్రజ్ఞులకూ ప్రాధాన్యం ఉన్నది. ప్రయోగశాలలలో మేము జరిపే ప్రయోగ ఫలితాల పారిశ్రామిక వ్యవసాయ రంగాలకు ఉపయుక్తమయ్యేట్లు చూడవలసిన ముఖ్యమైన బాధ్యత శాస్త్రజ్ఞులపై వున్నది, ఎంతో అవసరమైతే తప్ప విదేశాల నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని లభింపచేసుకొనే స్థితిలో మేము అదే విధంగా విదేశీ సహాయాన్ని కూడా సులభంగా స్వీకరించ జాలరు మన దేశంలోనే పరిశోధనా కార్యక్రమము జరుగుముఖంగా సాగడానికి సాంకేతిక పరిజ్ఞానం పెంపొందడానికి కృషి జరగాలి అయితే ఆ స్థాయికి చేరుకునే వరకు వేచి ఉండే బదులు విదేశీ సహాయాన్ని స్వీకరించడమే కొన్ని సందర్భాలలో దేశ

(మిగతా 8వ పేజీలో)

## అజ్ఞాత నాగాలతో దినేష్‌సింగ్ ఇష్టాగోష్ఠి చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 3 (పి టి ఐ)

విదేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ దినేష్ సింగ్ అజ్ఞాత నాగావ్రతినిధులతో నేడు ఇష్టాగోష్ఠి కమావేశం జరిపారు చర్చలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్మొహమాటంగా జరిగాయని అభివర్ణించారు.

చర్చలు రేపు లేక ఎల్లుండి కొనసాగుతాయి

నేటి చర్చలను గూర్చి వెల్లడించడానికి ఉభయ పక్షాలవారు నిరాకరించారు

ఇంతవరకు నిర్మాణాత్మకమైన ప్రతిపాదన ఏదీ చర్చకు రాలేదని అజ్ఞాత నాగా ప్రతినిధివర్గం సభ్యులు చెప్పారు. చర్చలు ఫలించగలవనివారు ఆశాభావం వ్యక్తపరిచారు.

విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ టి ఎన్. కౌల్, దేశీయ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్, ప్రధాని సచివాలయం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రేజీ నేటి చర్చలలో శ్రీ దినేష్ సింగ్‌కు సహాయపడ్డారు అజ్ఞాత నాగాలతరఫున కె సి హుయ రే జడ్. రామ్యో, మాగోట్టా చర్చలలో పాల్గొన్నారు.

## పాఠకులకు విజ్ఞప్తి

ప్రస్తుతం న్యూస్‌ప్రింటు. ఇతర ముడి పదార్థాల ధరలు పెరిగి పోయినందువల్ల ఉత్పత్తి ఖర్చు పెరిగిపోయింది. తదనుగుణంగా వార్తా పత్రికలు అనేక సమస్యలు ఎదుర్కొంటూ పత్రిక ముద్రణ జరుపవలసివస్తోంది ఈ కారణాలవల్ల ప్రస్తుత "ఆంధ్రభూమి" ధర కొనసాగించడం దుస్తరమౌతున్నది.

అందువల్ల ది. 1-1-1967 వ తేదీ నుండి "ఆంధ్రభూమి" ధర మామూలు రోజుల్లో 10 పైసలు, ఆదివారాలు 18 పైసలకు పెంచడమైనది. గనుక ది. 1-1-67 వ తేదీ నుండి చందా రేట్లు ఈ దిగువ వివరించిన విధంగా ఉంటాయి:

### చందా వివరములు

| | ఏజంటు ద్వారా రు. | పోస్టు ద్వారా రు. | విమానం ద్వారా రు. |
|---|---|---|---|
| నెలకు | 3-30 | — | — |
| మూడు నెలలకు | 10-00 | 11-50 | 18-25 |
| అర్ధ సంవత్సరానికి | 20-00 | 22-50 | 26-00 |
| సంవత్సరానికి | 40-00 | 44-00 | 50-00 |

పై చందా రేట్లు ది 31-12-66వ తేదీలోగా మామీద చందాదారులుగా నమోదు అయినవారికి మాత్రమే వర్తించవు.

ఇట్లు
సర్క్యులేషన్ మేనేజరు

రైతు సోదరులకు శుభవార్త!

యిప్పుడు తక్కువ పై విశ్వాసు 5 HP to 12 HP వరకు హారిజంటలు మరియు వర్టికల్ డీసెల్ మరియు క్రూడాయిలు యింజన్లు, కొల్లాపూర్ ఆటోవర్క్స్, కొల్లాపూర్ వారిచే తయారు చేయబడినవి ఉపయోగించి మీ వ్యవసాయమును పెంపొందించండి



5 HP హెచ్. పి. మరియు 1500 ఆర్. పి. ఎం. సీరీస్ 2

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ డైరెక్టర్‌చే సర్క్యులరు నెం. హెచ్. పి. ఎస్. (3) 3400, 66 తేదీ 23-5-66 ద్వారా సప్లయి చేయుటకు అనుమతిపొందిన ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్సు

మరియు

కిర్లోస్కరు ఎలక్ట్రిక్ మోటారు పంపింగ్ సెట్స్, చెరకు గానుగలు, డికార్డిగేటర్స్ రెడీస్టాకు నుండి సప్లయి చేయుటకు అనుమతిపొందిన ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్

శ్రీ కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ

138, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్

టెలిఫోన్స్: 74808, 73412 టెలిగ్రాం: ఆదిత్య

బ్రాంచ్ ఆఫీసు:
జయప్రకాష్ నారాయణరోడ్, వరంగల్
(Tel: 256)

(S.K.P.)

## పంచాంగం

**బుధవారం, జనవరి 4**

స్వస్తిశ్రీ చాంద్రమాన వరాహవవామ సంవత్సర మార్గశిర కృష్ణ అష్టమి ఉదయం గం. 6-51 నిం॥ వరకు తదుపరి నవమి రాత్రి (తెల్లవారు జామున) గం. 5-05 నిం॥ వరకు చిత్తరాత్రి గం. 1-52 నిం॥ వరకు తర్వాత స్వాతి వర్జ్యం ఉదయం గం. 10-37 నిం॥ నుండి గం. 12-09 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము ఉదయము కొత్త వ్యాపారములప్రారంభమునకూ పెక్కుయోగములకూ గృహప్రవేశమునకు యదుచితమైనది. మధ్యలకూ ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నములకూ, సంగీత, నాటక, చలనచిత్ర రంగ సంబంధ విషయములకూ శుభము కాదు.

మధ్యాహ్న పాయంసమయములు అహిరంగ సభలకూ పెక్కుయోగములకూ వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు కూములూ, కొనుగోలుచేయుటకూ ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నములకూ శుభములు కాదు.

వ్యాపారం రంగం:- వెండి, బంగారములు యథాతథముగా నుండును, మానెలు, మూవెగింజలు, ప్రత్తి జనవరి, స్టాటలు చేర్లు ధరతగ్గును.

రాజునకు బ్రజల శరీరము
రాజు ప్రజలకు నాత్మగావ రాజున్ ప్రజయున
రాత్మోత్తమ యన్యోన్య వి
రాజితులై యుండవలయు రక్షార్థులన్

—తిక్కన—మహాభారతము

# ఆంధ్రభూమి

**బుధవారం, 4 జనవరి 67**

## వికిరమైన స్వర మేళ-[7]

**జనరల్ ఎన్నికలను నిర్వహించడం ప్రభుత్వానికి అమితవ్యయంతో కూడినపని. కోట్లకొలదీ రూపాయిలు వెచ్చించవలసి వస్తుంది అది ఒక పద్దు; ప్రత్యక్షంగా లెక్కలోకి వస్తుంది పరోక్షమైన వ్యయం మరొకటున్నది: ఎన్నికలముందు మంత్రుల నిరంతర సమాచారం. కేంద్రమూ, వివిధ రాష్ట్రాలూ కలిపి మంత్రుల సంఖ్యను కూడితే వందలలో ఉంటుంది. ఎన్నికలముందు యన్మహా మంత్రులందరూ యించుమించు నిత్యసంచారులవుతారు. ప్రభుత్వపు పనీ, పార్టీ పనీ అనే ధర్మసూత్రంగురించి వారికి అంతగా పట్టింపులేదు. రెండూ తీరనిర న్యాయంగా కలిసిపోతాయి. ఇంతకూ ప్రభుత్వపు పని అంటే ఏమిటి? మారుమూల కుగ్రామంలో చిన్న ఎలిమెంటరీ పాఠశాలకు ప్రారంభోత్సవం చేయడానికి ఒకానొక అమాత్యమణి నాలుగు వందలమైళ్లు ప్రయాణం చేసినా అధికారికమైన కార్యక్రమం అవుతుంది. కాబట్టి అందుకైన వ్యయాన్ని ప్రభుత్వం భరించాలి.**

**వందలకొద్దీ మంత్రులు దేశవ్యాప్తంగా యిలా అనునిత్యం సంచారం చేస్తే ఎంత ఖర్చవుతుంది?**

**ఈ పరోక్షపు ఖర్చుకు మరొక "ఉప-పరోక్షపు" వ్యయం ఉంది. మంత్రిసత్తములు సంచారానికివస్తే, వారివెంట సర్వదా ఉండే సిబ్బందీ అటుంచి, స్థానిక ఉద్యోగులు తమతమ స్థానాల నుండి కదిలి ప్రయాణం చెయ్యాలి. వాళ్లు చేయవలసిన పనికి అంతరాయం కలగడంవల్ల కలిగే నష్టాన్ని అటుంచుదాము. ప్రయాణపు ఖర్చులు, దినభత్యాలు, మొదలైనవి ఉన్నాయి కదా? వాటిని ప్రభుత్వం భరించాలి.**

**పరోక్షంగా జరిగే యీ ఖర్చులను మదింపు వేసేవారెవరు? లెక్కలు తీయడం అసాధ్యం. పొదుపు చేయాలని అనునిత్యం ప్రజలకు ప్రబోధించేవారే తాము మాత్రం ప్రభుత్వ ధనాన్ని యీవిధంగా వెచ్చిస్తూంటారు. ఇది తగునా కాదా అనే సంశయంతో వాళ్లను అంతరాత్మ బాధించడం మానేసి చిరకాలమైంది. ఇదంతా ప్రజాసేవకుంద లెక్క. ప్రజాసేవకుల ఖర్చులను భరించడం రానురాను ప్రజలకు దుర్భరంగా తయారైంది. ఎక్కువ పన్నుల భారానికి యిదొక కారణం.**

**ఇవన్నీ అధికారికంగా జరిగే ఖర్చులు. మొత్తం ఎన్నికల ఖర్చుతో పోలిస్తే స్వల్ప శాతమని అంగీకరించాలి. ప్రభుత్వ కార్యక్రమం అనే మిషతో ప్రభుత్వ ధనాన్ని వెచ్చిస్తూ పార్టీ ప్రయోజనాలను నెరవేర్చుకోవడమే ఆక్షేపణీయం; నైతిక విలువలు కొడిగట్టిపోయాయి గనుక. నిరోధించే శక్తి ప్రజలకు లేదుగనుక సాగిపోతున్నది.**

**ఇదికాక అభ్యర్థుల ఖర్చులున్నాయి. ఒకానొక అభ్యర్థి ఎన్నికలకొరకై వ్యక్తిగతంగా చేసే ఖర్చుకు ఎలక్షన్ కమిషన్ అధికారికంగా పరిమితిని విధించింది. ఐతే ఆయా రాజకీయ పార్టీలు చేసే వ్యయానికిగాని, అభ్యర్థుల స్నేహితులూ అభిమానులూ చేసే ఖర్చుకుగాని పరిమితిలేదు. కొందరు అభ్యర్థులు లక్షలాది రూపాయిలు వెచ్చిస్తారని అందరికీ తెలుసు. ఎలక్షన్ కమిషన్ రూల్సు కేవలం లాంఛనప్రాయం. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయపార్టీల, ఇండిపెండెంటుల, అభ్యర్థుల సంఖ్యను కూడితే, వేల సంఖ్యలో ఉంటుంది. వారందరూ రకరకాలుగా ఖర్చుపెట్టవలసిన కనీసపు మొత్తాన్ని అంచనా వేస్తే, కోట్ల రూపాయిలలో ఉంటుంది.**

**ఇంత ధనం ఎక్కడనుండి లభిస్తున్నది? ఎవరిస్తున్నారు? ఏవిధంగా ఖర్చవుతున్నది? ఇందులో అత్యధికభాగం వృథా ఖర్చు అవడమేకాక, సమాజాన్ని పరోక్షంగా అనేక రీతుల కల్మషం చేయడంలేదా?**

**విధిగా చేస్తున్నది. అందుకే ఒకొక్క జనరల్ ఎన్నిక జరిగినతర్వాత సమాజం మరింత కలుషితమై సాంఘిక విలువలు చెదిరిపోయి కలహాలూ, విద్వేషాలూ ఎక్కువవుతున్నాయి.**

**ప్రజాస్వామ్యాన్ని కొనసాగించడానికి యింత మూల్యం చెల్లించాలా? ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి ఇన్ని కోట్ల రూపాయిలు వృథా చెయ్యాలా? పేదరికంలో అంతర్జాతీయంగా ప్రథమ స్థానంలోఉన్న భారతదేశం ప్రజాస్వామ్యం పేరిట యింత ధనాన్ని ఖర్చు చేయాలా?**

**సాంఘిక శాస్త్రజ్ఞులు, ఆర్థిక శాస్త్రజ్ఞులు యీ సమస్యను లోతుగా పరిశీలిస్తే బాగుండును.**

**పోనీ. యింత త్యాగం చేసినా, సిసలైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పగల్గుతున్నామా?**

**ఆ సంతృప్తికూడా మిగలడంలేదు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించాలంటే ధనం లేకపోతే తక్కిన అర్హతలు ఎన్నిఉన్నా నిష్ప్రయోజనం. ఎన్నికల ఖర్చులు రానురాను పెరిగిపోతున్నాయి. నిజమైన ప్రజాసేవకుడు, విద్యావంతుడు, మేధావి, దేశానికి నిజంగా ఎన్నోవిధాల ఉపకరించే ప్రతిభాసామర్థ్యాలున్న వ్యక్తి, ఆమాటకొస్తే ప్రజలు గాఢంగా కోరుకునే వ్యక్తి—వీరందరూ నేడు నిస్సహాయులై నారు. ధనపు సంచులు, లేదా సంకుచిత కులతత్వం ఉన్న నిరక్షరకుక్షి ఎవరైనా సరే ప్రజా ప్రతినిధి కాగలడు. అతడికి దేశ సరిహద్దులు కూడా తెలియనక్కరలేదు. అమాంతం ప్రజా ప్రతినిధియై కూర్చుంటాడు. అదృష్టం అనుకూలిస్తే మంత్రిపదవి సైతం చేజిక్కించుకుని అధికారం చెలాయించగలడు.**

**అందుకనే రానురాను మేధావి వర్గాలవారందరూ రాజకీయాలనుండి తప్పుకున్నారు. వృత్తి రాజకీయనేతలు, పెత్తందారులు, వాళ్లే మిగిలారు. రెండు పుంజీల వ్యక్తులు కూర్చుని మొత్తం దేశానికి ప్రజాప్రతినిధులను నిర్ణయిస్తారు.**

**ఇందులో ప్రజల ప్రమేయమేముంది?—ఇది ప్రజాస్వామ్యమా? లేక పార్టీ స్వామ్యమా?**

**ఒకానొక నియోజకవర్గంలో అరవై వేలమంది వోటర్లు ఉన్నారనుకుందాము. ఆరువేలమంది మాత్రమే వోటుచేసిన వ్యక్తి మొత్తం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. అంతకన్నా విచిత్రాన్ని తీసుకుందాము. క, ఖ, గ, అనే ముగ్గురు వ్యక్తులు ఒక నియోజకవర్గంలో నామినేషన్లు వేస్తారు. ఆఖరి క్షణంలో ఇద్దరి నామినేషన్లు చెల్లకుండా పోతాయి. లేదా ఉపసంహరించుకుంటారు. శేషించిన మూడవ వ్యక్తి అమాంతం ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. అతడిని ప్రజలు ఆమోదిస్తారా లేదా అనే ప్రశ్న లేదు; వోటింగు జరగదు. ప్రజల అభిప్రాయంతో నిమిత్తంలేకుండా ప్రజాప్రతినిధి అయి కూర్చుంటాడు!**

**మనం అనుసరిస్తున్న ప్రజాస్వామ్యం యింత విచిత్రమైనది. ఇటువంటి నేతిబీర కాయకోసం అయిదేళ్లకొకసారి కోట్లకొలదీ రూపాయిలు వెచ్చిస్తున్నాము. ఆ తరవాత సత్ఫలితాలు రాలేదేమా అని ఆశ్చర్యపోతూంటాము.**

## నిడుబ్రోలు కళాశాల వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిడుబ్రోలు జనవరి 2

"మన ప్రాచీన సంస్కృతిని పరిరక్షించుకొనుటకు. తద్వారా ఉత్తమ పౌరులుగా తయారగుటకు తగిన విజ్ఞాన సముపార్జన యవతరం వారికి కళాశాల దశలోనే లభ్యం కావాలి. ఈ లాంటి సదవకాశమును సద్వినియోగం చేసుకొని, మీరు ఉత్తమ పౌరులుగా తయారు కావాలి గ్రామీణ ప్రాంతంలో మీకు ఉత్తమ విజ్ఞాన కేంద్రం ఉన్నది. దీన్ని నెలకొల్పిన శ్రీ బుచ్చినాయుడు విద్యా పోషకుడేనని చెప్పాలి. అది పి. బి. యన్. కళాశాల వ్యవస్థాపన దినోత్సవ సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ వార్ల వెంకటేశ్వరరావు అన్నారు.

పాములపాటి బుచ్చినాయుడు కళాశాల వ్యవస్థాపక దినోత్సవం కళాశాల ఆవరణలో గత శనివారం సాయంత్రం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. శ్రీమన్నారాయణ సదస్యులకు స్వాగతం చెప్పారు.

గుంటూరు జనరల్ హాస్పిటల్ ఫిజిషియన్ శ్రీ పి. లక్ష్మణరావు మాట్లాడుతూ కళాశాల స్థాయికి వచ్చిన యువతి యువకులలో క్రమశిక్షణ అవసరమని అన్నారు. ఇచ్చటనుండి ఇంజీర్లు, డాక్టర్లు విద్యావేత్తలుగావెళ్ళి దేశాన్ని అన్ని రంగములలో మా. అభివృద్ధికి తీసుకొని వెళ్ళవలసిన గురుతరబాధ్యత వీరిపైనున్నది. క్రమశిక్షణ లోచించినవాడు ఈచదువులు. వ్యర్థమేఅవుతాయి ఈవిషయంలో విదేశాలతో పోల్చిచూస్తే అచ్చట లగ క్రమశిక్షణ తరువాత విద్యమనకుకూడా అస్థితి రావాలి అన్నాడే మనవిద్యావిధానం స్థారకమౌతుందని ఆయన అన్నారు.

విద్యార్థులు "శీలధనం" సంపాదించుకోవాలని శ్రీ చిన్న రామయ్య అన్నారు. శ్రీ యుతులు కె. గణపతిరావు. కె. వెంకటకవి. యు నాగేశ్వరరావు. పి.యస్.యన్. శాస్త్రి మాట్లాడారు. శ్రీ తాళ్లూరి సత్యనారాయణ ప్రశంసావిద్యానాలు చదివారు.

శ్రీ శ్రీమన్నారాయణ ప్రిన్సిపాల్ కళాశాల చరిత్రను వివులీకరించారు.

శ్రీ పాములపాటి బుచ్చినాయుడు సముచిత రీతిని సమాధానమిచ్చారు. విద్యార్థి యూనియన్ ప్రసిడెంటుదిదీ. ప్రసాద్ వందన సమర్పణ చేశారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగినవి.

## జనగామ సంస్కృత విద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికలు

జనగామ, జనవరి 3

శ్రీవెంకటేశ్వర సంస్కృత ఆంధ్ర విద్యాలయ విద్యార్థులు శ్రీ యు. వి. శాస్త్రి అధ్యక్షతన ఆటివల ఇక్కడ సమావేశమై దిగువ పేర్కొనినవారిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ గండు గోపాల్ రెడ్డి, కార్యదర్శి: శ్రీ వెల్లుట్ల రంగారావు. కోశాధికారి: శ్రీమద్దూరి నాగేశ్వరరావు.

వలహాసంఘ సభ్యులు; శ్రీ దేవపాని సుదర్శనం. శ్రీవాసిమామలై దామోదరాచార్యులు. శ్రీమాశెట్టి భద్రయ్య శ్రీ యరోజు యాదగిరి, శ్రీకూరగాయల కృష్ణమూర్తి.

# పరిశ్రమలకు తోడ్పడే పరిశోధనల ఆవశ్యకత

### భారతీయ విజ్ఞానశాస్త్ర మహాసభలో శేషాద్రి అధ్యక్షోపన్యాసం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3

పారిశ్రామికావసరాల దృష్టానజరిపే విజ్ఞాన శాస్త్ర పరిశోధనా ఫలితాలను వివిధరంగాలలో అమలు పరచడం మిక్కిలి అవసరం. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా విశ్వవిద్యాలయాలు కూడా వాటి దృష్టిని ఇటువంటి పరిశోధనల పట్ల కేంద్రీకరించడంకూడా అత్యవసరమని భారతీయ సైన్సు కాంగ్రెసు సంఘాధ్యక్షుడుగా ఎన్నికైన ఆచార్య టి. ఆర్. శేషాద్రి నేడు పేర్కొనింది.

సాధారణ పరిశోధనా కార్యక్రమాలు విజ్ఞాన శాస్త్రాభివృద్ధి రంగంలోను సాంకేతిక విధానాలలోను, సిద్ధాంతాలను విద్యార్థులకు శిక్షణను ఇవ్వడానికి ఉద్దేశించబడినాయని ఆయన చెప్పారు. పరిశోధనకు సంబంధించిన ఇతర కార్యక్రమాలను రాష్ట్రానికి లేక పరిశ్రమలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా ప్రారంభించాలని చెప్పారు.

ప్రయోజనమే లక్ష్యంగాగల పరిశోధనలను విశ్వవిద్యాలయాలలో కొనసాగించడానికి యెక్కువ పెట్టుబడి అవసరమని, అట్టి వ్యయాన్ని ఏకైక విశ్వవిద్యాలయం భరించజాలదని ప్రొఫెసరు శేషాద్రి వివరించారు. ఇటువంటి కార్యక్రమాలను పటిష్టంగా కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం, విజ్ఞాన పరిశోధనా మండలి సముచిత స్థాయిలో ఆర్థిక సహాయంచేయవలసి వుంటుంది.

భారతీయ సైన్సు కాంగ్రెసు 54 వ వార్షిక సభలో ప్రొఫెసర్ శేషాద్రి అధ్యక్షోపన్యాసంచేస్తూ. దేశంలో నెలకొల్పిన పెక్కు పరిశోధనా సంస్థలు పారిస్థాయిలో రూపొందలేదని అభిప్రాయపడినారు. అభివృద్ధి తెందలేదనిచెప్పారు ఇట్టి సంస్థలు ప్రయోజనకరమైన విజ్ఞానశాస్త్ర పరిశోధనా కార్యక్రమాలను సమగ్రస్థాయిలో కొనసాగించకపోవడంవల్ల ఈ సంస్థలకుగల పరిమిత వనరులు, ఆర్థికంగా ప్రయోజనాన్ని సాధించే ఫలితాలు చేకూర్చలేకపోయినాయనీ ఆయన సూచించారు.

ఇటువంటి పరిశోధనా కేంద్రాల నిర్వహణ బాధ్యతలను నహిస్తున్న సాంకేతిక శాస్త్రజ్ఞులలో పెక్కుమంది కేవలం విద్యాసంబంధమైన అర్హతల వల్లనే వారివృత్తులను నిర్వహిస్తున్నట్టు కనపడుతుంది పరిశ్రమలలో వారికిగల అనుభవం బహు స్వల్పం. సాంకేతిక ప్రధాన్యంగల ప్రాజెక్టు పనులలో వారి అనుభవం పరిణతిని తెందలేదు. కాగా, "విశ్వవిద్యాలయాలలో జరుగుతున్న పరిశోధనా కృషినే, జాతీయ పరిశోధనా కృషినే, జాతీయ పరిశోధనా కేంద్రాలుకూడా కొనసాగించడంవల్ల, రెండు విధాలైన సంస్థలు క్రమాభివృద్ధి తెందలేక పోయినాయని" ప్రొఫెసరు శేషాద్రి చెప్పారు.

### శాస్త్రపరిశోధనా రంగంలో పటిష్టమైన నాయకత్వం

వైజ్ఞానిక శాస్త్రపరిశోధనా రంగములో, మానసిక, నైతిక విలువల ప్రాతిపదికపై పటిష్టమైనదాయకత్వాన్ని రూపొందించడం అత్యంతావసరమని ప్రొఫెసర్ శేషాద్రి వక్కాణించారు. "కేవలం ధనం, పరిశోధనా కృషికి ఉపయోగించే శాస్త్రపరికరాలవల్ల విశిష్టతగల పరిశోధనాకృషి జరగదు. మానవ కృషికి ఇవి సాధనాలు మాత్రమే. ఈ సందర్భంలో ఉత్తమ నాయకత్వం మిక్కిలి అవసరం" యుద్ధ రంగంలోను భారీస్థాయిలో నిర్వహించే వాణిజ్య, పారిశ్రామిక రంగాలలోను మాత్రమే గాక పరిశోధనా రంగంలో కూడా సక్రమమైన పన్నుగడ ప్రాధాన్యం వహిస్తుంద నిఆయన చెప్పారు.

"పరిమితమైన వనరుల సహాయంతో కొందరు ప్రతిభావంతులు భారీపరిశ్రమలను నెలకొల్పారు దేశభద్రత అభ్యున్నతి కాంక్షించినవాడు పరిశోధనా రంగంలో ఉత్తమ నాయకుని అగత్యాన్ని మనం విస్మరించలేము"

ఈ సందర్భంలో సాంకేతిక శాస్త్ర నిపుణుల మానసిక వాతావరణాన్ని పెంపొందించడానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన పేర్కొంటూ. మన విద్యా విధానంలోనే ఈ విభాగం నిరాదరణకు సరియైందని చెప్పారు.

### పరిశోధనా కృషికి బడ్జెటు కేటాయింపు

విజ్ఞాన శాస్త్ర పరిశోధనా కృషికై ప్రభుత్వం బడ్జెటులో కేటాయించిన నిధులను గురించి ప్రొఫెసరు శేషాద్రి ప్రస్తావించి వర్ధమాన దేశాలలో శాస్త్ర పరిశోధనలకు వెచ్చించే సొమ్ముతో పోల్చినపుడు ఇది అత్యల్పమని చెప్పారు. భారతదేశంలో, విజ్ఞాన సాంకేతిక రంగాలలో సుస్థిరమైన పునాదులు వేయడానికి పరిశోధనా రంగానికి హెచ్చుసొమ్మును వెచ్చించడం మిక్కిలి అవసరమని ఆయన పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయాలలో నిర్వహిస్తున్న పరిశోధనా శాఖలకై వెచ్చిస్తున్న సొమ్ముగాక, కేంద్రం, రాష్ట్రబడ్జెటులలో వైజ్ఞానిక శాస్త్ర పరిశోధనలకు 100 కోట్లు రూపాయలు వరకు వ్యయాన్ని హెచ్చించినట్టు కొందరు పేర్కొంటున్నారు.

వివిధప్రాయాల దృష్ట్యా. ప్రొఫెసరు శేషాద్రి బడ్జెటు కేటాయింపు పథకం సులభంగా పరిష్కారమయ్యేదికాదనీ, దీనిని వాస్తవిక ప్రయోజనాల దృష్ట్యా పరిశీలించాలనీ చెప్పారు.

"వ్యయం సమృద్ధి లేకుండువల్ల కొరత ఏర్పడుతూంది. దేశంలో ప్రతివస్తువు ధర విపరీతంగా పెరిగిపోయింది. విజ్ఞాన శాస్త్రబోధన, శాస్త్రపరిశోధనలకయ్యే వ్యయం వేరు విధంగా వుండజాలదని, ఆయన అన్నారు.

పరిశోధనల ఫలితాలను సాంకేతిక రంగంలో అమలు పరచడానికంటే, కేవలం పరిశోధనలకే ఎక్కువ ప్రాధాన్యం వున్నదనే దురభిప్రాయం కనపడుతూందని ఆయన సూచించారు.

విజ్ఞాన శాస్త్రం. శాస్త్ర పరిశోధన రెంటికీగల భారతమ్యాలు ఆయన వివరించారు. పరిశోధనలు, ఫలితాలు వెంటనే అమలు పరచవలసిన అగత్యం ఈ నాడు అధికంగా కనిపిస్తూంది.

మానవుల మేధావంపదకు సంబంధించిన కార్యక్రమాలలో సృజనాత్మక విజ్ఞానం అత్యధిక ప్రాధాన్యం వహిస్తూందని ప్రొఫెసరు శేషాద్రి చెప్పారు. ఇటువంటి బృహత్కార్యాలు పాధించడానికి మానసిక పరిణతి అవసరం. మానసిక శిక్షణకై అమలుపరచవలసిన చర్యలను గురించి ఆయన ప్రస్తావించి. రాజయోగం అనుసరణీయమైన విధానమని సూచించారు.

"సంక్షేమ రాజ్యంలో ప్రతిఒక్కరూ తమకులభించే ప్రోత్సాహంపట్ల ఎక్కువ శ్రద్ధవహించడం సహజం. ధనరూపంలో లభించే బహుమతులకుపరిమితివుంటుంది. ఉత్తమ ఆదర్శాల సాధనకై మానసిక శక్తుల ఆయత్తపరచాలి. స్వీయాభ్యున్నతి. ప్రపంచశ్రేయస్సు. మానవులకు రెండు ప్రధానమైన అక్కర్యాలుగా ఉండాలని వేదాలు బోధిస్తున్నవి. ఉన్నత లక్ష్యాల సాధనకు మానసిక పటిమను కలిగించడానికి విజ్ఞాన శాస్త్రం పరమావధి" యని ప్రొఫెసర్ శేషాద్రి చెప్పారు.

## శంకరంపేట నూలు వర్తకుల సంఘ ఎన్నికలు

శంకరంపేట, జనవరి 3

అందోల్ తాలూకా శంకరంపేటలోని నూలువర్తకులు ఈ నెల 1న ఇక్కడ సమావేశమై స్థానిక నూలు వర్తకుల సంఘానికి జరిపిన ఎన్నికలలో సంఘ నూతన కార్యవర్గానికి ఈక్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్షు. ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. ఈశ్వరయ్య, కె. కిష్టయ్య. కార్యదర్శి శ్రీమోర్తాటి రాములు కోశాధికారి శ్రీ ఎన్. సాయన్న సభ్యులు శ్రీయుతులు గుజిరి కాశీరాం. యెర్రా శివయ్య. ఎన్. నారాయణ; బి. నారాయణ నూలు వర్తకుల సమావేశానికి డాక్టర్ గోవిందరావు అధ్యక్షత వహించారు.

## బీహార్ కరువు బాధితుల సహాయార్థం విద్యా సంస్థల విరాళాలు

న్యూఢిల్లీ, జనవరి 2

దేశంలో వివిధ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులకు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్ కిర్పాల్, పంపిన విజ్ఞప్తికి అందిన సమాధానాలను బట్టి చూస్తే. బీహార్ లోనూ ఉత్తర ప్రదేశ్ తూర్పు ప్రాంతాలలోనూ అనావృష్టి బాధితుల సహాయార్థం వివిధ విద్యా సంస్థల సిబ్బంది. విద్యార్థులు చురుగ్గా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది.

బీహార్, ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతాల అనావృష్టి బాధితుల సహాయ నిధికి ఉదారంగా విరాళా లిచ్చేందుకు గాను విద్యార్థులకు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుడు పరిస్థితి తీవ్రతను వివరించి తలుపువేసిందిగా శ్రీ కిర్పాల్, ఆ విజ్ఞప్తిలో అభ్యర్థించారు.

ఈ విషయంలో సహాయంగా వుండటానికిగాను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వారు అనావృష్టి పరిస్థితినీ. దాన్ని ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న వివిధ చర్యలనూ వివరించే ఫోటోగ్రాఫులను కొన్నింటిని వారికి పంపియి చేశారు.

నీలానిలోని బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్వారు 500 రూపాయలు మొత్తాన్ని, దీన్ని పత్రాలను సేకరించారు. 18 మంది విద్యార్థులు అనావృష్టి బాధితుల సహాయార్థం యేర్పాటు చేయబడిన శిబిరాలలో పనిచేయటానికి బీహార్ వెళ్లారు అలీఘడ్ ముస్లిమ్ విశ్వవిద్యాలయం ఇప్పటికిప్పుడే 501 రూపాయలు ప్రోగు చేసింది. అంతేగాకుండా ఇందుకై ఇంకా నిధిని సేకరిస్తున్నది.

బీహార్ లో అనావృష్టి బాధితుల సహాయానికి డబ్బు ప్రోగుచేయటానికి ఆగ్రా విశ్వవిద్యాలయం సాంస్కృతిక కార్యక్రమాన్ని యేర్పాటు చేసింది. హరిద్వార్ లోని గురుకుల కాంగ్రీ విశ్వవిద్యాలయం వారూ. బెంగుళూరులోని ఇన్డియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ వారూ అధ్యాపకులనుంచీ విద్యార్థుల నుంచీ విరాళాలు సేకరించి ఆడబ్బును ప్రధాన మంత్రికి పంపారు.

రవీంద్రభారతి మదురై బెంగుళూరు విశ్వవిద్యాలయాలవారుకూడా ఈ విషయంలో ఎక్కువగానే ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఇతరవిశ్వవిద్యాలయాల విద్యార్థులు కూడా ఉదారంగా విరాళాలు పంపుతున్నారు. సంక్షేమ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు.

## ఘనపురంలో ప్రభుత్వోద్యోగుల ప్రదర్శన

ఘనపురం, జనవరి 3

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి ఆదేశాన్ని పురస్కరించుకొని గత గురువారం వాడు స్థానిక ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు పంచాయతీ సమితి ఉద్యోగులు, "రాలీ రాలని జీతాలతో చాకిరీ చేయలేము." "కనీస వేతనము మా కనీస హక్కు" అని నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు.

సాయంత్రం శ్రీ శ్రీధర స్వామి అధ్యక్షతన సభ జరిగినది. శ్రీయుతులు కృష్ణారెడ్డి, పి, సి. రామచారావు, టి. దుర్గయ్య ఈసభలో ప్రసంగించారు.

ప్రభుత్వోద్యోగుల కోర్కెలను అంగీకరించకుండా మొండి వైఖరిఅవలంబిస్తున్నందుకు వారు ప్రభుత్వాన్ని విమర్శించారు.

ఎటువంటి పరిణామాలు వచ్చినాసరే వెదరింపులు,బెదిరింపులకు లొంగకుండా ఈ నెల 6వ తేదీన "పని మానివేత ఉద్యమం"లో ఉద్యోగులు తప్పక పాల్గొనాలని వారు ఉద్బోధించారు.

## క్యూబా అధ్యక్షునికి రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, జనవరి 2

క్యూబా రిపబ్లిక్ జాతీయ దినోత్సవాల సందర్భంగా ఆదేశం అధ్యక్షునకు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ఈ క్రింది సందేశాన్ని పంపారు:

"క్యూబా జాతీయ దినోత్సవాల సందర్భంగా మీకూ. క్యూబా ప్రభుత్వానికీ. క్యూబా ప్రజలకూ నా తరపునా. భారతప్రజల తరపునా. భారతప్రభుత్వం తరపునా హార్దిక శుభాకాంక్షలు అందచేస్తున్నాను. మీరు సుఖసంతోషాలతో తులతూగాలనీ. మీ ప్రజలు శ్రేయస్సు సౌభాగ్యంతో వృద్ధిలోకి రావాలని మా ప్రగాఢవాంఛ".

## మహబూబ్ నగర్ లో స్వతంత్రపార్టీ ఎలెక్షన్ కార్యాలయం ఏర్పాటు

మహబూబ్ నగర్, జనవరి 3

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ జి లచ్చన్న ఈ నెల 6వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా స్వతంత్రపార్టీ ఎలెక్షన్ కార్యాలయానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీ వి. పాపయ్య పర్యవేక్షకు అధ్యక్షత వహిస్తారు.

# ప్రజావాణి

## చెరువు గండ్ల మరమ్మతులు

ఆర్యా,

వ్యవసాయరంగానికీ. ప్రత్యేకించి ఆహారధాన్యాల అధికోత్పత్తికి పడేటి కాయదుడుకతోశిక్షాధాన్యంఇస్తున్నట్లు కేంద్రప్రభుత్వమూ. రాష్ట్రప్రభుత్వము పెక్కు సంవత్సరాలుగా ప్రచారం చేయడమే కాక, "అధికోత్పత్తి అగత్యం" అనే నినాదాన్ని నిర్విరామంగా రేయింబవళ్లూ వినివిస్తూనే ఉన్నారు. ఈ సందర్భంలో మా గ్రామస్తుల అనుభవాన్ని వివరించడం. ప్రభుత్వ నినాదంలోని చిత్తశుద్ధికి గీటు రాయి కాగలదు.

మా గ్రామానికి చెందిన రెండు చెరువులకు దాదాపు వలభై సంవత్సరాల క్రితం గండ్లుపడి. వాటికి మరమ్మతులు లేక అప్పటినుండీ అట్లాగే ఉన్నాయి. ఇది జాగీరు గ్రామం కాబట్టి. చెరువుల మరమతు విషయాన్ని ఎవ్వరూపట్టించుకోలేదు. చెరువుల మరమతులపట్ల ప్రత్యేక శ్రద్ధవహించమన్నట్టు1959లో ప్రభుత్వంప్రకటించినది. మేముఈప్రకటన చూసినమీదట, మా గ్రామం చెరువుల స్థితిని వివరిస్తూ జిల్లా అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తులు పంపుకొన్నాము ఆనాటినుండి మేము దరఖాస్తులు. విజ్ఞప్తి పత్రాలు పంపుతూనే ఉన్నాము. మాగ్రామం రెండు చెరువులలో ఒక చెరువుకు మాత్రమే మరమ్మతుల విషయం పరిశీలించగలమని జిలా అధికారులు ఒకమారు సమాధానం ఇచ్చారు. దానికి కూడా మేము సంతృప్తిచెంది రెండు చెరువులలో ఒకటైన గంగాదేవి చెరువుకు మరమ్మతులు చేయించాలని కోరాము. ఈ చెరువుకు రెండు గండ్లు ఉన్నాయి. పెద్దగండి 90 గజాల నిడివి ఉంటుంది. రెండవగండి సుమారు 40గజాల నిడివిది. ఈ చెరువు ప్రక్కగా కనగల్లువాగు ఉంది కాబట్టి, నీటిసరఫరాగురించి సందేహం లేదు. వాగును చెరువులోకి మళ్ళించినట్లయితే చెరువులో సంవత్సరంపొడువా నీరు ఉంటుంది. చెరువు క్రిందఉండే భూముల విస్తీర్ణం సుమారు ఏడువేల ఎకరాలు. నీటి సరఫరా సౌకర్యం ఏర్పడితే. 15 వందల ఎకరాలలో తరి సాగుచేయవచ్చును. సంవత్సరంలో మూడుకార్లు పండించడానికి కూడా అవకాశం ఉంటుంది ఈ సౌకర్యాలు ఏర్పడినపుడు పాలిసా 40 వేల బస్తాల ధాన్యం దిగుబడి లభిస్తుంది. ఈ అంశాల నన్నిటినీ పరిశీలించిన మీదట గంగాదేవి చెరువును మరమ్మతు చేయించాలని గ్రామస్తులము విజ్ఞప్తి చేసాము. ఆ తర్వాత 1960 సంవత్సరంలో చెరువు సర్వే జరిగింది. అంతే. మళ్లీ ఇంతవరకు మరమ్మతుల విషయం మూలపడింది. మరమ్మతులు మంజూరు అయి కూడా 28-వేలు గడచిపోయినా, ఇంతవరకు పని ప్రారంభం కాలేదు.

ఈ చెరువులోపాటు మరమ్మతులను మంజూరుచేసిన ఇతర చెరువుల విషయంలో పని పనాడో పూర్తి అయింది. మా చెరువుకుమరమ్మతులుఅనుకు జరుగుతాయా, అయితే పనిఎప్పుడు ప్రారంభమౌతుందో తెలియని పరిస్థితిలో ఉన్నాము.

ఎ. ఎల్. మల్లయ్య

నిరుసింగ్ పెట్ల గ్రామం,
నల్లగొండ జిల్ల

# వయోజన వోటింగ్‌తో ఎన్నికలకోసం పాకిస్తాన్‌లో మళ్లీ ఆందోళన ప్రారంభం

కరాచి, జనవరి 3 (ఎ. పి)

పాకిస్తాన్‌లో సుమారు 70 మంది రాజకీయ నాయకులపై అనర్హతల ఆంక్షల గడువు ముగిసిన 48 గంటలలోగానే వారిలో కొందరు ప్రకటనలుచేస్తూ వయోజన వోటింగ్ ప్రాతిపదికపై దేశంలో ఎన్నికలు జరగాలని కోరారు.

పాకిస్తాన్ కేంద్రప్రభుత్వమాజీమంత్రి 1958 లో దేశంలో సైనిక శాసనం ప్రవేశపెట్ట బడినపుడు ముస్లింలీగ్ అధ్యక్షుడుగా ఉన్న ఖాన్ అబ్దుల్ ఖయ్యూమ్ ఖాన్ నిన్న ఒక ప్రకటనచేస్తూ, దేశంలో సైనికపాలన, లేక పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వం ఏది ఉండాలనే విషయాన్ని వయోజన వోటింగ్ ప్రాతిపదికపై ఎన్నికైన జాతీయ అసెంబ్లీ నిర్ణయానికి వదలిపెట్టాలని చెప్పారు

లోగడ పాకిస్తాన్ రక్షణ మంత్రిగా పనిచేసిన మహమద్ అయూబ్ ఖుఠారో ఒక వోట చేసిన ప్రసంగంలో, 1965 సంవత్సరంలో జరిగిన ఎన్నికలను నిశితంగా విమర్శించారు. ఆ ఎన్నికలలో ప్రజలకు అనేక విధాలుగా అన్యాయం జరిగినదని చెప్పారు.

రాష్ట్ర అసెంబ్లీలో, జాతీయ అసెంబ్లీలోని ప్రస్తుత సభ్యులను ప్రజాప్రతినిధులని అనజాలమని ఆయన చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ నాయకులలో కూడా కొందరు ఇదే విధమైన ప్రకటనలు చేసారు.

ఇది ఇలా ఉండగా, పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీలో ప్రతిపక్షమైన అవామీలీగ్ ప్రధానకార్యదర్శి గులాంమహమద్‌ను నిన్న అరెస్టుచేసి, వెలరోజుల పాటు కారాగారశిక్ష విధించినట్టు అధికారికంగా ప్రకటన వెలువడింది. చెరుకుతోటల రైతులను మిల్లు యజమానులకు వ్యతిరేకంగా రెచ్చగొట్టారన్న ఆరోపణపై ఆయనను అరెస్టుచేసారు

## రాష్ట్రపోలీస్.ఎన్.జి.వోల సంఘ నగరశాఖల ఎన్నికలు

హైదరాబాద్, జనవరి 3 (ఎ.ఎన్.ఎస్)

రాష్ట్ర పోలీసు ఎన్.జి.వోల సంఘం సిటీట్రాఫిక్ శాఖ, క్రైమ్ బ్రాంచి శాఖల నూతన కార్యవర్గాలకు ఈ క్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ మీర్జా బషీర్ బేగ్ కోశాధికారి శ్రీ మహ్మద్ సఫ్దార్ హుసేన్. కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు; సభ్యులు:- శ్రీయుతులు వి. విష్ణుకుమార్, అమ్‌పల్ అహ్మద్ ఒ.డి. జోషుహా, రామదాస్. సిటీక్రైమ్‌బ్రాంచి శాఖ నూతన కార్యవర్గానికి ఎన్నికైనవారు.

అధ్యక్షుడు శ్రీ యుద్ధంరెడ్డి, కార్యదర్శి శ్రీ వి. ఎస్. చవాన్, కోశాధికారి శ్రీ అయోధ్యరాజ్; సభ్యులు:- శ్రీ యుతులు రామనుజారెడ్డి, మహ్మద్ అలీ మహ్మద్ షరీఫ్, యం. నరసింహ.

## యస్. యం. బెనర్జీ అరెస్టు

జామ్షెడ్‌పూర్, జనవరి 3 (పి. టి. ఐ)

లోక్‌సభ సభ్యుడు యస్. యమ్. బెనర్జీని పోలీసులు నేడు అరెస్టు చేసారు.

పరిశ్రమలు కార్మిక శాఖ ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ ఉండగా ఆయనను అరెస్టు చేసారు.

అత్యవసర శాఖల ఉత్తర్వులోని ఐదవ సెక్షన్ క్రింద ఆయనను అరెస్టు చేసారు.

## నగరంలో వాలీబాల్ మ్యాచీలు 7న ప్రారంభం

హైదరాబాద్, జనవరి 3 (ఎ.ఎన్.ఎస్)

వజీర్ సుల్తాన్ వాలీబాల్ టోర్నమెంట్ మ్యాచీలు ఈ నెల 7న హెల్త్ లీగు గ్రౌండ్‌లో ప్రారంభమవుతాయి.

# ఆందోళన తీవ్రతరం చేయాలని గోరక్షా సమితి నిర్ణయం

బృందావన్, జనవరి 3 (యుఎన్ ఐ)

సర్వదలీయ గోరక్షా మహాభియానీ సమితి కార్యవర్గం నేడిక్కడ సమావేశమై గోవధ నిషేధ సమస్యపై ప్రభుత్వంతో ఇక సంప్రదింపులు జరపరాదని, ఆందోళనను తీవ్రతరంచేయాలని నిర్ణయించినది.

ముందు గైకొనబోయే చర్యలను నిర్ణయించడానికి జ్యోతిర్మఠ పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య, మునిసుశీల్ కుమార్, స్వామికరపాత్రజీలతో కార్యవర్గం ఒక కమిటిని నియమించినది.

ప్రస్తుతానికి నిరాహారదీక్ష ప్రారంభించకుండా ఉండవలసినదిగా కార్యవర్గం జ్యోతిర్మఠాధిపతిని కోరినది

45 రోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్న సంత్ ప్రభుదత్త బ్రహ్మచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్వామికరపాత్రజీ మునిసుశీల్ కుమార్ ఆర్. ఎస్.ఎస్. సర్ సంఘచాలక్ గురూజీ ఎమ్.ఎస్. గోల్వాల్కర్, శ్రీ పోద్దార్ పాల్గొన్నారు.

## శంభూ మహారాజ్ దీక్ష వాయిదా

అహ్మదాబాద్, జనవరి 3 (యు. ఎన్. ఐ.)

గోవధను నిషేధించాలని పూరీ శంకరాచార్య ప్రాణాలను కాపాడాలని కోరుతూ నిరాహార దీక్ష ప్రారంభించదలచిన గుజరాత్ గోరక్షామహాభియాన సమితి నాయకుడు శ్రీ శంభూ మహారాజ్ తన దీక్షను వాయిదా వేసారు.

కామఖ్యా మహాదేవ్ దేవాలయం ప్రధాన కార్యస్థానంగా శ్రీ శంభూ మహారాజ్ ఈ రాష్ట్రంలో ఉద్యమాన్ని నడుపుతూ ఉన్నారు.

ఈ దేవాలయం ఆవరణలోనే తాను నిరాహార దీక్ష ప్రారంభిస్తానని ఆయన లోగడ ప్రకటించారు.

ఆయన ఇక్కడ నిరాహారదీక్ష ప్రారంభించడంవల్ల దేవాదాయ ధర్మాదాయ సంస్థలశాఖ కమిషనర్ ఆక్షేపణ తెలియజేసారు.

దేవాలయాలను "రాజకీయ కార్యక్రమాలకు, ప్రయోజనాలకు" వినియోగించరాదని ఆదేశిస్తూ దేవాదాయశాఖ కమిషనర్ శంభూమహారాజ్‌కు ఒక లేఖ వ్రాశారు.

గోరక్షకోసం శంకరాచార్య ప్రాణాలను కాపాడడంకోసం సాగేఉద్యమం ఎన్నటికీ రాజకీయఉద్యమ కాజాలదని అది "మత సంబంధమైనదే" నని శ్రీ శంభూ మహారాజ్, దేవాదాయ కమిషనర్‌కు వ్రాసినలేఖలో సమాధానమిచ్చారు.

దేవాదాయ కమిషనర్ తన ఆజ్ఞను ఉపసంహరించుకోని పక్షంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధానకార్యాలయంఎదుటనే సామూహిక నిరాహారదీక్షలు ప్రారంభించగలమని శంభూమహారాజ్ హెచ్చరించారు.

## సుకర్నో సంజాయిషీ చెప్పకపోతే సైన్యం చర్యగైకొనే సూచన

జకార్తా, జనవరి 3 (రాయిటర్)

1965 తిరుగుబాటు యత్నానికి దారితీసిన విధానాలను గురించి సంజాయిషీ చెప్పుకోవటానికి అధ్యక్షుడు సుకర్నో నిరాకరించే పక్షంలో సైనిక వర్గం ఆయనపై చర్య గైకొంటుందని సాయుధ బలాల ఉపసేనాని మేజర్ జనరల్ అలామ్ జా నిన్న విద్యార్థి ప్రతినిధి వర్గానికి హామీనం చేశారు.


మ్యునిసిపల్ కౌన్సిల్, బోధన్

టెండరు నోటీసు

దిగువ తెలిపినవిధంగా బోధన్ మ్యున్సిపల్ కౌన్సిల్ దగ్గర కాంట్రాక్టు పనులపై క్వార్టర్సు నిర్మించడానికి సీలుచేసిన టెండర్లు 16-1-1967వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకోబడును.

| పని పేరు | అంచనామొత్తం | ధరావతు | కాంట్రాక్టు పద్ధతి |
|---|---|---|---|
| 1 మురికి పేటల నిర్మూలన-బోధన్ మ్యున్సిపాలిటీ దగ్గిర ఒక్కొక్కటి 6 యూనిట్లుగల 14 బ్లాకుల నిర్మాణం | రు. 2 18 600 | రు. 5 465-00 | టి-1 |

నిర్ణీత టెండరు ఫారాలు మొదలైనవి బోధన్ మ్యునిసిపల్ కౌన్సిల్ సెక్రటరీ వారి కార్యాలయంనుంచి శలవు రోజులు తప్ప మిగిలిన పనిరోజులలో పనివేళలలో పొందవచ్చును.

ఎమ్. రహమత్ అలీ
సెక్రటరీ మ్యున్సిపల్ కౌన్సిల్, బోధన్



శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరు చిన్నతనములో చెడుగాతిరిగినను లేక వయసుదాటిన కారణంగా బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుటవలనరోగము నయముకాక విసుగుచెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతిగాంచిన

డా॥రాయ్ గవర్నమెంట్ రిజిష్టర్డ్ సెక్స్ స్పెషలిస్టు

బాలాదిదోషములైన గుప్తరోగములను నయముచేసిన వారిని కలుసుకొని పోగొట్టుకున్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును మరల 24గంటలలో పొంది తమజీవితమును సుఖవంతము చేసుకోగలరు.

నరములయొక్క బలహీనతకు మందువల్ల నేకాక విద్యుచ్ఛక్తి యంత్రములవలనకూడా బాగు చేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము: ఉ. గం.8-00నుండి గం.1. సా. గం.4నుండి 9-30

రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు, సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీస్ సమీపమున
సికిందరాబాద్


## టెండరు నోటీసు

(1) 1-4-1967 నుంచి 31-3-1968 వరకు కాలానికి సికిందరాబాద్ కంటోన్మెంటు ప్రాంతంలో ఆట్రాయిని వసూలుచేసే హక్కులకు, (2) 1-4-1967 నుంచి 31-3-1968 వరకు కాలానికి కంటోన్మెంటు ప్రాంతంలో టోల్ టాక్స్ (జకాత్ చారి) వసూలుచేసే హక్కులకు టెండర్లు తీసుకోబడును. టెండర్ల మీద "ఆట్రాయిని వసూలుచేసే హక్కులకు టెండరు" మరియు "టోల్ టాక్స్ (జకాత్ చారి) వసూలుచేసే హక్కులకు టెండరు" అని వ్రాయాలి. ఈ టెండర్లను సికిందరాబాద్ కంటోన్మెంటు బోర్డు కార్యాలయంలో, ఇందుకుగాను వుంచిన టెండరు పెట్టెలో గురువారం 1967 జనవరి 19 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలలోగా వుంచాలి.

ధరావతు మొత్తంగా ఆట్రాయి వన్నకు రు. 10,000/- టోల్ టాక్సుకు రు. 1000/-లను కంటోన్మెంటు ట్రెజరీలో జమచేసి సదరు అధికారికమైన రశీదును టెండరుకు జతచేసి పంపాలి. ఎవరిటెండరు స్వీకరించబడుతుందో ఆ టెండరరు తన కంటోన్మెంటు నిర్వహించేందుకై, అతను చెల్లించిన ధరావతు, కంటోన్మెంటు బోర్డు వెంచుకుంటుంది.

టెండరు స్వీకరించిన టెండరరు కంట్రాక్టు మొత్తంలో అరవవంతు మొత్తాన్ని, కంట్రాక్టు స్వీకరించబడినట్లు అతనికి పత్రమానం అందజేసినప్పటి నుంచి పదురోజులలోగా చెల్లించాలి. మిగిలిన మొత్తాన్ని ఎనిమిదినెలసరి వాయిదాలలో చెల్లించాలి. అంతేగాక ఆమిగిలిన మొత్తంమేరకు తన స్థిరాస్తిని తనవద్ద వుంచుతు సికిందరాబాద్ కంటోన్మెంటు బోర్డు పరంగా వ్రాసిన రిజిష్టర్డ్ పత్రం ద్వారాగాని లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీతఫారంలో బ్యాంకు గ్యారంటీ ద్వారాగాని ఒప్పందం వ్రాసియివ్వాలి. ఇవన్నీ ఆయాపన్నులు వసూలుచేసే హక్కులను వారికి యిచ్చేలోగా జరగాలి

టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 12-15 గంటలకు కంటోన్మెంటు పక్షులచే, ఆసమయంలో హాజరుగావుండే టెండరర్లుగాని లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

ఇతర నిబంధనలను, షరతులను సికిందరాబాద్ కంటోన్మెంటు కార్యాలయంలో, కార్యాలయం పనిచేసే రోజులలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 4 గంటల మధ్య చూసుకోవచ్చును.

ఎగిక్యూటివ్ ఆఫీసర్
సికిందరాబాద్ సికిందరాబాద్ కంటోన్మెంట్


మీకు కావలసినది పొందండి
1000 రూపాయల బహుమానం

మీరు ఇప్పుడు నిరుత్సాహ పడవలసిన పనిలేదు. గ్రహణ సమయంలోనూ పవిత్రమైన క్షణాలలో శుద్ధిచేయబడినది. అకర్షణీయమైన ఈ అంగుళీయాన్ని వేలుకి ధరిస్తే ఎంతటి కఠినహృదయుడైనా లేక కఠినాత్మురాలైనా వారు మీ వశులైపోతారు. దానిని ఎంత ప్రస్తుతించినా సూర్యుని ముందు దివిటీ వంటిదే. మీరు ఎవరిని కోరినా సరే అతడు, ఆమె ఎంతదూరాన ఉన్నా కర్తవ్యశాలివ్యాలనుండి ప్రజాళితులై మీ ఆజ్ఞలను శిరసావహించడానికి మీ పాదాలవద్ద వచ్చి వాల్తారు మీరు హృదయంలో ఎంచుకున్న బాలుడు/బాలికతో సంబంధం నిశ్చయమవుతుంది. వివాహమవుతుంది. విడ్డలు లేని వారికి సంతానం కలుగుతుంది. పోయిన వారితో సంభాషించే శక్తి సమకూరుతుంది. మీ పూర్వీకులు దాచిన నిధులు తెలుస్తాయి. లాటరీ స్పెకులేషన్ దాదా జూదం పరీక్షలలో విజయం సిద్ధిస్తుంది. వ్యాపారంలో మాటికి మూరుపాళ్ళు లాభం చేకూరుతుంది. చెడు నక్షత్రాలు శాశ్వతంగా మిమ్ము విడిపోతాయి అదృష్టం మిమ్ము వరిస్తుంది. మీ జీవితం సుఖశాంతి సౌభాగ్యాలతో వికసిస్తుంది. వశీకరణ అంగుళీయం రూ.లు 1/94 స్పెషల్ 3 రూపాయలు. స్పెషల్ పవర్‌ఫుల్ 3 రూపాయల 94 పైసలు 24 గంటలలోగా పనిచేయడం గ్యారంటీ.

మార్యాదు మార్పున శాక పశ్చిమాన ఉదయించ వచ్చేమో కాని ఈ అంగుళీయ ప్రభావం మాత్రం నమ్మకాదు ఆశించినఫలితం కనిపించకపోతే దర వాపసు గ్యారంటీ అది నిష్ప్రయోజనమైనదని రుజువు చేసిన వారికి వేయి రూపాయల బహుమానం.

PRINCIPAL, SHINING MESMERISM HOUSE (ABS).
P.B. 87, JULLUNDUR CITY.


## శానిటరీ మేస్త్రీల రాష్ట్ర సంఘ సమావేశం

పలూరు, జనవరి 3

ఒకే రకమైన విధులు నిర్వహిస్తున్న శానిటరీ మేస్త్రీలకు స్పెషల్ అలవెన్సుగా రెండు రూపాయలు 1948లో మంజూరుచేసి నేటివరకు అమలు జరుపుతూ, మధ్యలో కొంత కాలానికి మినహాయించ ప్రయత్నించడం, వాస్తవ పరిస్థితులను గమనించక పోవటంవల్ల ఆంధ్ర రాష్ట్ర మునిసిపల్ శానిటరీ మేస్త్రీల సంఘ సమావేశం తీవ్రంగా నిరసించినది. ఈసమావేశానికి శ్రీ కోట అప్పారావు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కర్రి అప్పారావు నేటివరకు జరిగిన కార్యక్రమాన్ని సమీక్షించి ఒకే సమస్యపై సంఘం కోరిన వివరణలు ఒక రకంగాను, మునిసిపల్ అధికారులు కోరిన వివరణలు మరొక రూపంగాను ప్రభుత్వం యివ్వడంద్వారా పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నదని విమర్శించారు. శ్రీ టి. శివకుమార్ రాజా, శ్రీ అల్లాడ అప్పారావు, శ్రీ సిరికొండ లక్ష్మయ్య, శ్రీ కామిశెట్టి అప్పారావు కూడా మాట్లాడారు.

స్పెషల్ అలవెన్సులో కోతవిధించరాదని ప్రజారోగ్య కార్యక్రమాలలో స్వల్పకాలిక శిక్షణకోర్సు నిర్వహించాలనీ, వర్షాకాలంలో అంటురోగ నిరోధ కార్యక్రమం సక్రమంగా అమలుజరపడానికి సిబ్బందికి రెయిన్‌కోట్లు యివ్వాలనీ, పెన్షన్ స్కీమును వెంటనే అమలు జరపాలనీ, ప్రతి మునిసిపాలిటీలో కౌకధరలడిపోలు నెలకొల్పి 8/4 అన్నుగా యివ్వవలసినదనీ, వేతననిర్ణాయక సంఘం ప్రతిపాదనలలో జాప్యంవల్ల ఉద్యోగుల వేతనాలను వెంటనే 40 శాతం పెంచించాలని కోరుతూ సమావేశంలో తీర్మానాలు ఆమోదించారు.

అనంతరం కొత్త కార్యవర్గానికి ఈ క్రింద పేర్కొన్న వారిని ఎన్నుకున్నారు: అధ్యక్షుడు: శ్రీ కోట అప్పారావు (విజయవాడ), ఉపాధ్యక్షులు: శ్రీ కాలంశెట్టి పాపారావు (రాజమండ్రి), శ్రీ అల్లాడ అప్పారావు (విశాఖపట్టణం). ప్రధానకార్యదర్శి: శ్రీ కర్రి అప్పారావు (ఏలూరు). సహాయ కార్యదర్శులు: శ్రీ జి. ఓబులప్ప (గుంతకల్లు) శ్రీ కె. చంద్రశేఖరరెడ్డి (నెల్లూరు). కోశాధికారి:- శ్రీ సంబంగి మల్లి ఖార్జునరావు (ఏలూరు) సభ్యులు: శ్రీ రావులి కృష్ణారావు, శ్రీ మొల అప్పారావు శ్రీ సిరికొండ లక్ష్మయ్య, శ్రీ అబ్దుల్ కాదర్, శ్రీ మధుసూదనరావు, శ్రీ ఎస్. మునుస్వామి శ్రీ కె. భాగన్న, శ్రీ టి. రామస్వామి.

## షాద్‌నగర్ నియోజకవర్గ హరిజన ప్రముఖుల సమావేశం

షాద్‌నగర్, జనవరి 2

షాద్‌నగర్ రిజర్వుడ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని 82 గ్రామాల హరిజనసంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఇటీవల మామిడిపల్లి లో సమావేశమై హరిజనుల సంక్షేమం హరిజన అభ్యున్నతి గ్రామాల శ్రామికవర్గాల స్థితిగతుల గురించి చర్చించారు.

జనరల్ ఎన్నికలలో షాద్‌నగర్ రిజర్వుడ్ నియోజకవర్గంనుండి అసెంబ్లీకి తమ ప్రతినిధి ఒకరు పోటీచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## ఆకాశవాణి — గురువారం 5-1-1967

### హైదరాబాద్-ఎ

406.4 మి(740 కిలోసైకిళ్లు)

ఉ 6-00 సుప్రభాతం. మంగళధ్వని కార్యక్రమవివరణ 6-10 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 వాద్య గోష్ఠి నిలయ విద్వాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ వలె 7-30 సంస్కృత పాఠము 7-45 సుగం సంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 హవాపరిణ సూచన, ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథి పే 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, లలిత సంగీతం 2-10 ఉర్దూలో వార్తలు 2-20శంకరరావు బీజాపూర్‌కర్: వేణువు 2-30 ప్రసార సమాప్తి.

సా. 5-30 స్థానిక ప్రకటనలు 5-35 గ్రామలక్ష్మి 5-50 బాలవిహార్ 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (విజయవాడ నుండి రిలే) 7-30 చతురంగం (విజయవాడ నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి. 8-40 లలిత సంగీతం: 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 10-00 ఎమ్. ఎస్. పెన్సే 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

### హైదరాబాద్-బి

కడప

333.3 మి (900 కిలోసైకిళ్లు)

సా. 5-30 నుండి రా. 10-40 వరకు

### విశాఖపట్నం

322.6 మి (930 కిలోసైకిళ్లు)

సా. 5-30 నుండి రా. 10-40 వరకు

89.42 మి (3355 కిలోసైకిళ్లు) (హైదరాబాద్ మాత్రమే)

ఉ 6-00 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మి (7140 కిలోసైకిళ్లు) (హైదరాబాద్ మాత్రమే)

మ. 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00ఎస్. రాజమణ్ముఖం. 1-30హైదరాబాద్ ఎ వలె 2-10 ఎస్. రాజమణ్ముఖం 2-20 హైదరాబాద్ ఎ వలె, 2-30 ప్రసార సమాప్తి.

62.50 మి (4800 కిలోసైకిళ్లు)

5-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-20 విరామ సంగీతం (ఢిల్లీనుండిరిలే) 9-30 హైదరాబాద్ ఎ వలె 10-00క్లారినెట్: నిలయ విద్వాంసుడు 10-30 హైదరాబాద్ ఎ వలె 10-40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

### విజయవాడ

357.1 మి (840 కిలోసైకిళ్లు)

ఉ.6-00 సుప్రభాతం. సుధోదయం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 బజారు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 వింజమూరి లక్ష్మి 7-30 సంస్కృత పాఠ (హైదరాబాదు నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ (దేశభక్తి గేయం) 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు8-30 వెలిదిసుబ్బారావు: వేణువు 9-00 ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే)1-00 వింజమూరి లక్ష్మి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా. 5-30 స్థానిక ప్రకటనలు 5-35 గ్రామలక్ష్మి 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు6-25ముఖ్యప్రకటనలు, విరామసంగీతం 6-30వింటనీమలు 7-00తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30చతురంగం 7-45రాగం, తానం పల్లవి (హైదరాబాదు నుండి రిలే) 8-40 చిత్ర తరంగిణి - ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామ సంగీతం 9-30ప్రకటింపబడును 10-00 వెలిది సుబ్బారావువేణువు 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.


ప్రవేశ పెట్టబడుతోంది!
నూర్‌బ్రాండ్ సిసలైన కొబ్బరినూనె
మంచి నాణ్యత - స్వచ్ఛమైనదని గ్యారంటీ
తయారు చేయువారు:
నూర్ కోకోనట్ ఆయిల్ మిల్స్
హయత్‌నగర్, హైదరాబాద్
ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి పరిశ్రమలలో ఇదే మొదటిది.
400, 800 గ్రాముల ప్యాకింగులో సూపర్ మార్కెట్‌లోను, ప్రసిద్ధ స్టోర్సులలోను లభించును.
స్టాకిస్టులు:
బాంబే ఏజన్సీస్
మిట్టీకాషీర్, బేగంబజార్, హైదరాబాద్ ఫోన్: 47280



కిర్లోస్కర్ ఎంజిన్ పంపింగ్ సెట్



స్థాపించుకోండి మరియు సాలుకు-మూడు-పంటల లబ్ధిని-పొందండి

అనేకమంది రైతుల బహుకాలంగా పొందిన రెండు వందల జీవితాలు ఎంపిచబడినవి. ఇటీవల ఇంకనూ లాభసాటియైన మూడవపంట పొద్దుమనే అభిప్రాయము నవలంబంతంగా ప్రబలుచున్నది. కేవలం ఆ మాత్రమైన ఈ కోరిక ఇప్పుడు సమ్యాపక్యక మైయున్నది.

ఈ అశయసిద్ధికై కిర్లోస్కర్స్ మిక్కిలి ప్రశంసనీయమైన పాలసీలను సమకూర్చుచున్నది. సామర్థ్యంగా నిర్మింపబడిన ఎంజిన్ పంపు సెట్, ఎర్ర పంపింగ్ విక్కునైనా తీర్చగల అత్యుత్తమ పనితనం. కిర్లోస్కర్ పంపింగ్ సెట్‌ను స్థాపించుకొని విస్తృతంగా సమృద్ధిగా మూడు పంటల లబ్ధిని పొందండి.

Kirloskar ఎంజిన్ పంపింగ్ సెట్

రిజి మరియు బ్రాంచి ఆఫీసు:
కిర్లోస్కర్ బ్రదర్స్ లి., 338/2 అండ్ 3, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్.
ఫ్యాక్టరీ ఆఫీస్: కిర్లోస్కర్ వాడి., జిల్లా, సాంగ్లి (మహారాష్ట్ర స్టేట్)



"మా వంటచెరకు ఖర్చుతగ్గింది మీకు తెలుసా! లీకోకి కృతజ్ఞతలు"

లీకో-స్వల్పమైన ధర. ఉపయోగించటం తేలిక. పొగలేని గృహపరికరమైన వంటచెరకు, ఏ రకమైన వంట పాత్రకైనా తగినట్టిది.

లీకో

కాలాన్ని మరియు ధనాన్ని పొదుపు చేస్తుంది.

చిన్న లీకో ముక్కలను ఎన్నుకోండి | ఆ ముక్కలను మీ కుంపటిమీద పల్చని పొరలా అమర్చుకోండి | ఈ లీకో పొరను ఆంటించండి | ఆ పొర అంటుకొని మండటం ప్రారంభం కాగానే క్రమంగా లీకోను చేర్చండి

LECO

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్, నైవేలి-1.

FDS NLC 713 TE/4

# బ్రిటిష్ ప్రతిపాదనకు హనోయ్ నిరాకరణ

హనోయ్, జనవరి 3 (ఎ. ఎఫ్. పి)

ఉత్తర వియత్నామ్, దక్షిణ వియత్నామ్, అమెరికా త్రైపాక్షిక చర్చల ద్వారా యుద్ధవిరమణకు యత్నించాలని బ్రిటన్ చేసిన ప్రతిపాదనను హనోయ్ ప్రభుత్వం నిరాకరించింది.

బ్రిటిష్ విదేశాంగమంత్రి జార్జి బ్రౌన్, "డీసర్టర్స్‌కు లౌడ్‌స్పీకర్" అని ఉత్తర వియత్నామ్ సైనిక పత్రిక వ్యాఖ్యానించింది.

బ్రిటిష్ ప్రతిపాదనలు కూడా "దేశరక్షణ చర్చలు" జరపాలే అమెరికన్ ప్రతిపాదనల మాదిరిగానే ఉన్నాయని ఆ పత్రిక విమర్శించింది.

## వియత్నామ్ యుద్ధంలో లక్షన్నర మంది అమెరికన్ల మృతి

హాంకాంగ్, జనవరి 3 (ఎ.ఎఫ్.పి)

గత ఆరు సంవత్సరాల కాలంలో దక్షిణ వియత్నామ్‌లో వియత్కాంగ్ బలాలు 10 లక్షల మంది శత్రుసైనికులను నిర్మూలించినట్లుహనోయ్ రేడియో నిన్న ప్రకటించింది.

1961, 62, 63 సంవత్సరాలలో వియత్కాంగ్ బలాలు రెండున్నర లక్షల మంది సైగాన్ ప్రభుత్వసైనికులను వధించటంలేక గాయపరచడం, ఖైదీలు గావట్టుకోవడం, 30 వేల మైళ్ళ మేర ఖనిజ రహిత ఆయుధాలను స్వాధీనపరుచుకోవటం జరిగింది. 1500 మంది అమెరికన్ సైనికులహోదాలను వారు వధించారు.

1964, 65 సంవత్సరాలలో 21,300 మంది అమెరికన్లతో సహా 4,60,000 మంది శత్రుసైనికులను విమోచనోద్యమ దళాలు వధించాయి. 1966 లో మొదటి 11 నెలలలో అక్షమంది అమెరికన్లతోసహా3,40,000 మంది శత్రుసైనికులను వారు నిర్మూలించారు.

"ఈ ఆరేండ్ల కాలంలో ప్రజల గెరిల్లా యుద్ధం చాలా పెంపొందింది. వియత్కాంగ్ అధీనంలోని ప్రాంతాలు విస్తృతమైనాయి. శత్రువుల అధీనంలోని ప్రాంతాలపై దాడులు అధికమైనాయి.

## అఖిల భారత కెమిస్టుల సంఘ ఎన్నికలు

హైదరాబాద్, జనవరి 3 (ఎ.ఎన్.ఎస్)

గత నెల 31న బొరంగాబాద్ లో జరిగిన అఖిలభారత (రిటైల్) కెమిస్టుల సంఘ ద్వితీయ వార్షిక మహాసభలో సంస్థ మానవ కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు: అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు డి. రమేశ్ గాంధీ (హైదరాబాద్) దిరుబాయ్‌షా (అకోలా) ఫక్రుద్దీన్ (బొరంగాబాద్) మహదియ (నాగపూర్) కె. సి. కపూర్ (ఢిల్లీ) పెలాన్ (బొంబాయి) గౌరవ కార్యదర్శులు శ్రీయుతులు జి. శ్రీరాములు (మద్రాసు) పి. రామకృష్ణ (హైదరాబాద్) సహాయ కార్యదర్శి శ్రీ దిరుభాయ్ దేశాయ్ (రాజ్‌కోట్) కోశాధికారి శ్రీ జి. ఎం. దేశాయ్ (బొరంగాబాద్)

కెమిస్టులమహాసభను కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ మఠిలానయ్యర్ ప్రారంభించారు. సభకు మహారాష్ట్ర మంత్రి డాక్టర్ రఫీక్ జకరియా అధ్యక్షత వహించారు.

## జనగామలో టీచర్లు ప్రభుత్వ సిబ్బంది "ప్రదర్శన దినం"

జనగామ, జనవరి 8

జనగామ రాష్ట్రోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితిఆధ్వర్యాన డిసెంబరు 29 వ తేదీన ప్రదర్శనలు, బహిరంగసభ జరిగినాయి.

ఉపాధ్యాయులు, ఎన్. జి. వోలు, నాలుగవ తరగతి సిబ్బంది దాదాపు 400 మంది ఊరేగింపుగా బయలుదేరి నివాదాలుచేస్తూ పట్టణవీధులగుండా వెళ్ళి నాటిసాయంత్రం స్థానిక జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో బహిరంగ సభ జరిపారు. జనగామసమితి రాష్ట్రోపాధ్యాయసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. నరసింహులు సభకు అధ్యక్షత వహించారు.

ఉద్యోగుల ఆర్థికసాంఘిక పరిస్థితులను మెరుగుపరచడంలో ప్రభుత్వవైఫల్యాన్ని విపరిస్తూ పురప్రముఖులు శ్రీయుతులు రాగి నరసింహులు, కె. కుమారస్వామి ఎం. సత్యనారాయణరెడ్డి ఉపన్యసించారు.

ఉద్యోగుల కనీస కోర్కెలను సమావేశకర్త శ్రీ బి ఎస్.ఎన్. శాస్త్రి వివరించారు. శ్రీయుతులు అన్నదులు. మీర్ హుసేన్ అలీ, మహమద్ ఇబ్రాహీం ఎ. కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు ఎన్. నరసింహారావు కూడా ప్రసంగించారు. ఉద్యోగుల దయనీయ పరిస్థితిపై తాము వ్రాసిన గేయాన్ని శ్రీ టి. రాములు గానం చేశారు.

## ఎస్ అండ్ టి వర్క్‌షాపు రైల్వే మజ్దూర్ సంఘ సమావేశం

నిజాంరాబాదు, జనవరి 3

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఎస్ అండ్ టి వర్క్‌షాపుశాఖ సర్వసభ్య సమావేశం గత నెల29వ తేదీన జరిగినది. డివిజనల్ కార్యదర్శి శ్రీ ఎ. వెంకటేశ్వరరావు అధ్యక్షతవహించారు.

మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి తమ ప్రసంగంలో, కార్మిక సంక్షేమ కార్యక్రమాలపట్ల ప్రభుత్వం తగినంత శ్రద్ధ వహించడం లేదని విమర్శించారు. కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే కోర్కెలను సాధించుకోవడం సాధ్యం కాగలదనిచెప్పారు.

కార్మికులలో సమైక్యతా భావం, ఏకగ్రీవంగా ఎన్నికలు జరగడంపట్ల సంతసం వెలిబుచ్చుతూ, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య ప్రసంగించారు. శంకర్ శరణ్ నివేదికలోని సిఫార్సులను అమలుజరపటంలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. శ్రీ ఇ.అర్జునరావు, శ్రీ బి ఎస్.లక్ష్మణ్ శ్రీ కె. నారాయణ, శ్రీ కె.శివరామ్ కూడా ప్రసంగించారు.

ఈ క్రింది వారితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ ఆర్, హనుమంతరావు, ఉపాధ్యక్షులు; శ్రీ జి. ఎస్. లక్ష్మణ్, శ్రీ జి. సీతయ్య, కార్యదర్శి శ్రీ కె.శివరామ్, సహాయ కార్యదర్శులు: శ్రీ బాబురావు, శ్రీ శివరాజ్ కోశాధికారి: శ్రీ ఐ. నారాయణ.

## గుజరాత్ నూనెశుద్ధి కర్మాగారం

బరోడా, జనవరి 3 (పి.టి.ఐ)

గుజరాత్ చమురుశుద్ధి కర్మాగారానికి 1967 జనవరి ఒకటవ తేదీ చరిత్రాత్మకమైనది. ఆ రోజున ఈ కర్మాగారానికి కల్లోల్ చమురు గనుల మానె మండి శుద్ధి చేయడానికి ముడి చమురు వచ్చినది. కల్లోల్ అనేది గుజరాత్‌లో చమురు బావులుగల మొదటి ప్రాంతాలలో రెండవది.



నగరంలో ఈ నెల 1వ తేదీన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

## యశ్వంత్ సిన్హాకు నాట్య విద్యాలయం సన్మానం

హైదరాబాదు, జనవరి 3

హిమాలయాలలోని కైలాస-మానస సరోవరం ప్రాంతంలో సుమారు 1480 మైళ్ళమేర పాదయాత్రజరిపిన యోగాసనరత్న యశ్వంత్‌సిన్హాకు గత ఆదివారం నాడు రవీంద్రభారతిలో సన్మానం జరిగింది.

ఆంధ్రనాట్య విద్యాలయం ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమానికి శాసనమండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. సభాధ్యక్షుడు శ్రీ గొట్టిపాటిబ్రహ్మయ్య శ్రీ యశ్వంత్ సిన్హాకు నాట్య విద్యాలయం తరపున అర్థమాట పదపోర్లు, జరుకరించారు. సన్మానం అనంతరం శ్రీసిన్హా సూర్య నమస్కారములు, యోగాసనములప్రాముఖ్యాన్ని వివరించి వాటిని ప్రదర్శించారు. శాసన మండలి ఉపాధ్యక్షుడు శ్రీమామిడిపూడి ఆనందం వందన సమర్పణ చేసారు.

## మద్రాసులో పోత ఇళ్ల కర్మాగారం స్థాపనకు రష్యా సహాయం

మద్రాసు, జనవరి 3 (యు.ఎన్.ఐ)

మద్రాసులోని ఎన్నూర్ వద్ద పోత ఇళ్ళ కర్మాగారాన్ని నెలకొల్పడానికి మద్రాసు ప్రభుత్వానికి రష్యా సహాయం మిస్తుంది. ఇందుకు సంబంధించిన ఒక ఒప్పందపత్రంపై డిసెంబర్ 31 వ తేదీ నాడు ఇక్కడ సంతకాలు జరిగినవి.

# రానున్న ఎన్నికలలో తారాసింగ్ వర్గం పోటీ

అమృతసర్, జనవరి 3 (పి టి ఐ)

రానున్న ఎన్నికలలో తన నాయకత్వానడన్న అకాలీదళ్ స్వతంత్రంగా పోటీ చేయగలదని మాస్టర్ తారాసింగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు. స్వతంత్రపార్టీతో తమకు ఎన్నికల ఒప్పందం కుదిరే అవకాశాలు మెరుగుపడినట్లు ఆయన ప్రకటించారు.

సంత్ ఫతేసింగ్ సిక్కు మతస్తులందరికీ అవమానం కలిగించారనీ, ఆయన అనుచరులందరువచ్చి తనతో చేరాలనీ మాస్టర్ తారాసింగ్ విజ్ఞప్తి చేశారు.

సంత్ ఫతేసింగ్ నాయకత్వాన ఉన్న అకాలీదళ్‌ను రద్దుచేసుకోవలసిందని ఆయన కోరారు. ఆ విధంగా రద్దుచేసుకొని తన వర్గాన్నే పక్షిక ప్రతినిధిగా గుర్తిస్తే ఐక్యతగురించి చర్చలు జరపగలమని ఆయన అన్నారు.

"సంత్ ఫతేసింగ్‌ను నావర్గంలో చేరమని కోరడం లేదు. సిక్కులందరు అకాలీదళ్ పతాకం క్రింద సమైక్యం కావలని మాత్రమే విజ్ఞప్తిచేస్తున్నాను" అని ఆయన అన్నారు.

గోవధనిషేధ ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ, దానిని కాస్త వ్యతిరేకిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గోవధనిషేధం ఆర్థికంగా చేశానికి హానికరమని ఆయన అన్నారు.

## నిధుల కొరతవల్ల చేతి వస్తువుల పరిశ్రమ ఇబ్బందులు

విజయవాడ, జనవరి 2 (పిటిఐ)

దేశంలో చేతి వస్తువుల పరిశ్రమ, ముడి వస్తువులు, నిధులు కొరత వల్ల తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నదని. పరిశ్రమ అభివృద్ధి కుంటుపడుతున్నదని అఖిల భారత చేతి వస్తువుల బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ అన్నారు.

గత రెండు రోజులుగా కృష్ణా జిల్లాలోని వివిధ చేతి వస్తువుల కేంద్రాలను సందర్శించి వచ్చిన శ్రీమతి చట్టోపాధ్యాయ విలేఖరులతో మాట్లాడుతూ భారత దేశంలో తయారయ్యే చేతివస్తువులకు విదేశాలలో మంచి గిరాకీ ఉన్నదని, ఎగుమతుల ద్వారా ఇప్పుడు సాలుకు 30 కోట్ల రూపాయల విదేశీ మారకం లభిస్తున్నదని చెప్పారు. చేతి వస్తువుల ఎగుమతులను ఇంకా ఎక్కువ చేయడానికి అవకాశాలు ఉన్నాయనీ, ఐతే పరిశ్రమ అభివృద్ధికి నిధులు సమకూరడంలేదనీ ఆమె అన్నారు.

నాలుగవ ప్రణాళికా కాలంలో చేతి వస్తువుల పరిశ్రమకు అతి తక్కువ మొత్తం కేటాయించడం పట్ల ఆమె అసంతృప్తి ప్రకటించారు.

## సహజవాయువునుండి ఆహారోత్పత్తికి పరిశోధనలు

లండన్, జనవరి 3

దిన దినమూ పెరిగిపోతున్న జనాభాకు పరిపోయే ఆహారాన్ని సంతరించడం ఈ నాడు ప్రపంచం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య అయినది. మాంసకృత్తులు విశేషంగా ఉండే తెల్లటిపిండిని ఇంగ్లండ్‌లోని షెల్ మిల్‌స్టీడ్ పరిశోధనాలయంలో కొంత మంది శాస్త్రవేత్తలు కనిపెట్టినారు. సహజవాయువులోని బాక్టీరియా నుంచి ఈ పిండిని తయారు చేశారు.

ఇది చాలా ప్రయోజనకరమైన పరిశోధన సహజవాయువు ప్రపంచంలోని పలు ప్రాంతాలలో పుష్కలంగాఅందుబాటులోనున్నది. ఈ వాయువునుంచి తయారు చేసే మాంసకృత్తులు ఇతర పిండి పదార్థాలవల్ల కలుషితం కావు. సహజ వాయువు చాలా తక్కువ ఖరీదుకు లభించుతుంది. ఈ రకం మాంసకృత్తులను తయారుచేయడం సులభము.

సహజ వాయువులోని మాలిక్యూల్స్ లో ఒక్కొక్క కర్బనపరమాణువు ఉంటుంది: మాలిక్యూల్స్‌నుండి ఈ పద్ధతిలో కర్బనం లభించనుంది.

పెరగడానికి అక్కుపచ్చ రంగు మొక్కలు ఉపయోగించుకునే బొగ్గు పులుసు వాయువు మాలిక్యూల్స్‌లో కూడా ఒక్కొక్క కర్బనపరమాణువు ఉంటుంది. అయితే ఈ ఆహారాన్ని ఉపయోగించుకోవడానికి కర్బనపరమాణువు శక్తి సాధనకు, దీనికి సిద్ధంగా మాంసకృత్తు పదార్థాన్ని తయారు చేయడానికి అవసరమయే శక్తి అంతటినీ సహజ వాయువులో నిల్వలు నిస్తుంది.

ఈ కొత్త మాంసకృత్తు పదార్థాన్ని కనిపెట్టిన శాస్త్రవేత్తలు డాక్టర్ జె. ఆర్. వారిన్ వయస్సు 34 సంవత్సరాలు డాక్టరు పి దక్షు, డాక్టర్ డి. నిన్ దీనిని తిని చూశారు. రుచి పరవాలేదని ప్రకటించారు.

రకరకాల బాక్టీరియా ఉపయోగించి ఈ ప్రయోగాలు జరిగిస్తున్నారు. సరిగా లు ఎట్లాంటివి తయారవుతున్నప్పటికీ, ఆకలి పెరిగిపోతున్న ఈ ప్రపంచానికి సహజ వాయువు పుష్కలంగా అహారాన్ని సప్లయిచేసే అవకాశం కలదని ఇప్పటికే రుజువైనది.

సహజవాయువు స్వచ్ఛమైన కర్బన్ మోనాక్సైడ్ కార్బన్ దీనిని శుద్ధి చేయవలసిన అవసరంఉండదు.

# కుటుంబనియంత్రణపై తీవ్రతర ప్రచారం

## రాష్ట్రాలకు కేంద్ర ఆర్థిక మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ జనవరి 3 (పి. టి. ఐ)

కుటుంబ నియంత్రణ అవశ్యకతను గురించి ప్రచారం చేయడానికి ఇతోధిక చర్యలు గైకొనాలని కేంద్ర ఆర్థిక మంత్రి సచీంద్ర చౌధురి. రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసారు. కుటుంబ నియంత్రణను పాటించేట్టుగా వ్యవసాయ కార్మికులు ఫ్యాక్టరీ కార్మికులు నచ్చజెప్పడానికి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని ఆయన సూచించారు.

కుటుంబ నియంత్రణ మండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధముగా చెప్పారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమము వెంటనే అమలు పర్చవలసిన అవశ్యకతను, ఈ కార్యక్రమం ప్రాధాన్యాన్ని కేంద్రం గుర్తించినదనీ అయితే కొన్ని రాష్ట్రాలు ఈ విషయంలో తగినంత శ్రద్ధ చూపడం లేదని ఆయన అన్నారు.

కుటుంబ నియంత్రణ పద్ధతి ప్రజలకు నచ్చడంపైనే ఈ కార్యక్రమం జయాపజయాలు ఆధారపడి ఉన్నాయని శ్రీచంద్ర చౌధురి అన్నారు.

ఆహార కొరతవలనే జనాభా పెరుగుదల సమస్య కూడా తీవ్రమైనదేనని ఆయన అన్నారు.

ఆహారధాన్యాల అధికోత్పత్తి తీవ్రంగా కృషిచేయని పక్షంలో 1970 సంవత్సరంలో ప్రపంచమంతటా కరువు వర్షడే ప్రమాదం కలదని ప్రపంచ ఆహారసంస్థ హెచ్చరించిన విషయం ఆయన గుర్తుచేసారు.

అధికోత్పత్తికి కూడా ఒక పరిమితి ఉంటుందని ఈ పరిమితినిమించి ఉత్పత్తి చేయలేము కాబట్టి జనాభా పెరుగుదలను అరికట్టక తప్పదని ఆయన అన్నారు.

కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ ప్రసంగిస్తూ వైద్య కళాశాలల పాఠ్యప్రణాళికలో కుటుంబ నియంత్రణనుకూడా చేర్చాలని సూచించారు.

కుటుంబ నియంత్రణ మండలి సమావేశకర్త శ్రీ బి ఎస్.ఎన్. శాస్త్రి వివరించారు. శ్రీయుతులు అన్నదులు. మీర్ హుసేన్ అలీ, మహమద్ ఇబ్రాహీం ఎ. కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు ఎన్. నరసింహారావు కూడా ప్రసంగించారు. ఉద్యోగుల దయనీయ పరిస్థితిపై తాము వ్రాసిన గేయాన్ని శ్రీ టి. రాములు గానం చేశారు.

## లాలా లజపతిరాయ్ గ్రంథం పునర్ముద్రణ

న్యూఢిల్లీ, జనవరి 2

భారత జాతీయోద్యమ చరిత్రను గ్రేట్‌బ్రిటను, అమెరికాలోని ప్రజలకు తెలియచేప్పడానికి లాలాలజపతిరాయ్ 1916లో రచించిన "యంగ్ ఇండియా" అన్న గ్రంథాన్ని కేంద్రప్రభుత్వ సమాచార, రేడియో మంత్రిత్వశాఖ తరపున ప్రచురణల విభాగం పునర్ముద్రించింది. బ్రిటిష్ పాలనలో భారతదేశం రాజకీయ, ఆర్థిక పరిస్థితి పలవిధంగా చితికిపోయింది ఆ గ్రంథంలో సవిస్తరంగా వ్రాసారు.

విదేశ పరిపాలనకు స్వస్తి చెప్పడానికి భారతీయులు సాగించిన పోరాటం జాతీయోద్యమముల గురించి విదేశాలలోని ప్రజలకు తెలియచెప్పడానికి లాలా లజపతిరాయ్ రచించిన గ్రంథాలలో ఇదిముఖ్యమైనది.

భారత స్వాతంత్ర్య యోధులలో ప్రముఖులైన లాలాలజపతిరాయ్ భారత స్వాతంత్ర్య పోరాటాన్ని గురించి అందులో ఎల్లోన్న వ్యక్తులను గురించి క్షుణ్ణంగా తెలిపినాడు.

ఈ గ్రంథం 50 పేజీల కింగిట రచించబడినా. భారతస్వాతంత్ర్యోద్యమ చరిత్ర తీరు తెన్నులు తెలుసుకోడానికి యీ గ్రంథం విశేషంగా ఉపకరిస్తుంది.

జాతీయ గ్రంథప్రచురణ సంస్థ ప్రచురించిన ఈ గ్రంథం 8 అధ్యాయాలక్రింద విభజించబడింది రచయిత ఉపోద్ఘాతం ఈ గ్రంథంలోని అంశాలూ యువ పాఠకులకుఎంతో ప్రోత్సాహాన్ని ఇవ్వగలవు.

## త్వరలో భారత రచయితల వియత్నామ్ పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 3 (పి టి. ఐ)

భారత రచయితల ప్రతినిధి వర్గం త్వరలో దక్షిణ వియత్నామ్ సందర్శించనున్నట్టు అఖిలభారత రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి సయ్యద్ సజ్జాద్ జహీర్ నేడు తెలియజేసారు.

శ్రీ సజ్జాద్ జహీర్ నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పై విధంగా ప్రకటించారు.

ఈ రచయితలు ఉత్తర వియత్నామ్‌ను కూడా సందర్శించి అక్కడ పరిస్థితులను తెలియజేస్తూ రచనలు సాగిస్తారని శ్రీసజ్జాద్ జహీర్ ప్రకటించారు.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా దురాక్రమణను అభ్యుదయ రచయితల సంఘం ఖండించినదనీ, ఉనెల 1వ తేదీన సమాప్తమయిన అభ్యుదయ రచయితల ఆరవ మహాసభ ఆమోదించిన తీర్మానంలో అమెరికా దురాక్రమణను నిశితంగా విమర్శించారని ఆయన తెలియజేసారు.

తాష్కెంట్ వారం సందర్భంలో పాకిస్తాన్‌కు రచయితల ప్రతినిధివర్గాన్ని పంపడానికి సన్నాహాలు జరిగినవనీ భారత ప్రభుత్వం అనుమతించినప్పటికీ పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ప్రతినిధి వర్గం రాకకు అనుమతించక పోవడం వల్ల ఈ లక్ష్యం నెరవేరలేదని ఆయన చెప్పారు

బీహార్ లో కరువు పరిస్థితులను స్వయంగా పరిశీలించడానికై రచయితల బృందం ఒకటి ప్రస్తుతం ఆరాష్ట్రంలో పర్యటిస్తున్నది. బీహార్ కరువు బాధితుల సహాయానికై విరాళాలు సేకరించాలని రచయితల సంఘం సంకల్పించినదని శ్రీసయ్యద్ సజ్జాద్ జహీర్ తెలియజేసారు.

## ఆధునిక తెలుగు నవలా సాహిత్యంపై మురళీకృష్ణ విమర్శ

ఖమ్మం, జనవరి 3

సమకాలిక సమాజంలోని ఉన్నత విలువలను నిర్మాణశీలతను ప్రతిబింబించే నవలలు తెలుగులో అరుదుగా వెలువడుతున్నాయని ప్రముఖరచయిత కప్పగంతుల మురళీకృష్ణఅన్నారు.

జిల్లాలోకల్ లైబ్రరీ అథారిటీ సాహితీ అధ్యయనసమితి ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

తెలుగులో ఈనాడు విశ్వజనీయంగా నవలలు వెలువడుతూ ఉన్నాయనీ, ఈ నవలలు నిర్దిష్టంగా వేలవంగా ఉంటూ ఉన్నాయనీ, ఆయన అన్నారు.

ఈనవలలు సమాజంలో ఐక్యతకు, సమాజక్షేమానికి భంగకరంగా సత్యతకు విదుద్ధంగా ఉన్నాయని శ్రీ మురళీకృష్ణ అన్నారు.

మన పూర్వులు కందుకూరి, చిలకమర్తి, అడవిబాపిరాజుగార్లు, భావకవులత, రచనా వైద్యం, విశ్వవాద వంటి రచయితల జాతీయ సాంస్కృతిక, ధార్మికభావ పరిపాకం ఈనాటి రచయితల్లో కనిపించటంలేదనీ, ఆయన విమర్శించారు.

గోపీచంద్ కొన్ని కొత్తమలుపులతో ఉత్తమ నవలా నిర్మాణానికి పూనుకొని నెరవేరనిపించుకున్నాడు. కొందరి రచనలలో అక్కడక్కడా కొంత సాంప్రదాయకమయిన ప్రవృత్తి కనిపిస్తున్నా భావ పరిణత, భారతీయాత్మ ముద్రితం కావటంలేదు. అని శ్రీ మురళీకృష్ణ అన్నారు.

"అవాడమీలు మొదలగు కొన్ని సాహిత్యసంస్థలు వాటివాటి ప్రత్యేకాభిరుచులు. ప్రాపక ప్రాబల్యాలను పెంచుకోవడానికై పని చేస్తున్నాయి సాహిత్యంలో నవలా ప్రక్రియను మన్నించే దశలో సంస్థలు లేవు. ఇక ఈ పరిస్థితులలో ఉత్తమ నవలా రచనకు దోహదం లభించదు. యేమైనా సంస్కార యుతమైన నవలా రచనకు ఈతరం వారినుండి మరొక బలమైన ఉద్యమం రావల్సియున్నది. అనిఆయన అన్నారు.

సభాధ్యక్షులు శ్రీ కొలిపాక మోహనరావు ప్రసంగిస్తూ "అధునికనవలా సాహిత్యం తీరు తెన్నులను గురించి మొత్తం మీద ఈ నాడు పరిశీలిద్దాం. రచయితల్లో. గాఢమైన అలోచన రేకెత్తిందని ఈనాటినవలలపై అసంతృప్తికూడా ప్రబలిందని అన్నారు.

తదుపరి శ్రీ కె. నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకులుగా నుండి రచనలనుసాగించవలసిన రచయితలు కూడా మానవునిబలహీనతకు ప్రధాన్యత నిస్తూ ఉన్నారని అన్నారు. మన్నాడు ఆయన గుడివాడ వెళ్ళి అక్కడి మునిసిపల్ మంచినీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం మచిలీపట్టానికి వెళ్లుతారు. తర్వాత జిల్లాపరిషత్తు కార్యాలయంలో జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. సాయంత్రం కృష్ణాకేబుల్‌లోని నూతన భవనాలకు ప్రారంభోత్సవంచేసి పలు అధికారుల సమావేశంలో ప్రసంగిస్తారు. సాయంత్రం 7 గంటలకు గూడూరు జిల్లాలోని పంచాయతీ ప్రాంతాలలో సమాచారశాఖ రేడియో సెట్ల స్థాపన కార్యక్రమానికి హాజరవుతారు.

9వ తేదీన శ్రీమతి లక్ష్మీకాంతమ్మ జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ విజయవాడలోని కార్యాలయాన్ని సందర్శిస్తారు. 10 వ తేదీన ఆయన మచిలీపట్నం హిందూ కాలేజీలో జరిగే సభకు హాజరై వివిధ మహిళా సంస్థలు సమర్పించే సన్మాన పత్రాలను స్వీకరిస్తారు.

## కృష్ణాజిల్లాలో 9 నుండి గవర్నర్ పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జనవరి 3

కృష్ణాజిల్లాలో రెండురోజుల పర్యటనకై రాష్ట్రగవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్ళై శ్రీమతి పద్మమ్మ థానుపిళ్ళై ఈనెల 9వ తేదీ ఉదయం ఇక్కడికి వస్తారు. గవర్నర్ శ్రీ పిళ్ళై మధ్యాహ్న భోజనానికి ముందు కృష్ణాజిల్లా కలెక్టర్ పోలిసుసూపరింటెండెంటులతో చర్చలు జరుపుతారు సాయంత్రం ఆయన పోలీసుపెరేడ్ మైదానానికి వెళ్లి సిబ్బంది వందనాన్ని స్వీకరిస్తారు. తర్వాత జిల్లా క్రీడాపోటీల ముగింపు సందర్భంగా జరిగే సభకు హాజరై క్రీడా విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ప్రతికా ప్రతినిధుల సమావేశం అనంతరం గవర్నరు పురప్రముఖులకు ఇంటర్వ్యూలు ఇస్తారు. తర్వాత ఇంద్రకీలాద్రి పర్వతంపై వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ఆడిటోరియంలో జరిగే కూచిపూడి కళాకారుల ప్రదర్శనానికి హాజరు అవుతారు. మర్నాడు ఆయన గుడివాడ వెళ్ళి అక్కడి మునిసిపల్ మంచినీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం మచిలీపటానికి వెళ్లుతారు. తర్వాత జిల్లాపరిషత్తు కార్యాలయంలో జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు. సాయంత్రం కృష్ణాకేబుల్‌లోని నూతన భవనాలకు ప్రారంభోత్సవంచేసి పలు అధికారుల సమావేశంలో ప్రసంగిస్తారు. సాయంత్రం 7 గంటలకు గూడూరు జిల్లాలోని పంచాయతీ ప్రాంతాలలో సమాచారశాఖ రేడియో సెట్ల స్థాపన కార్యక్రమానికి హాజరవుతారు.

# 50లక్షల సభ్యస్థానాలు గెలుచుకోగలమని జనసంఘం అంచనా

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ఎన్నికలతర్వాత పార్లమెంటులో తమపార్టీ సభ్యులసంఖ్య మూడింతలకు పెరుగుతుందని జనసంఘం అంచనా రాష్ట్రఅసెంబ్లీలలోకూడా తమ పార్టీ బలం రెండింతలు కాగలదని ఆశిస్తున్నారు.

1952 సంవత్సరం తొలి జనరల్ ఎన్నికలలో లోక్ సభకు పోటీచేసిన జనసంఘం అభ్యర్థులలో మూడు శాతం రాష్ట్ర అసెంబ్లీలకు పోటీచేసిన వారిలో 4-7 శాతం విజయం సాధించారు.

ఈ పర్యాయం తమ పార్టీ పోటీచేసే పార్లమెంటరీ స్థానాలలో 20 శాతం అసెంబ్లీ స్థానాలలో 12 శాతం గెలుచుకోగలమని భావిస్తున్నారు.

మొత్తం 520 లోక్ సభ స్థానాలలో 250 స్థానాలకు, వివిధ రాష్ట్ర అసెంబ్లీలలోని మొత్తం మూడువేల పైచిలుకు స్థానాలలో సుమారు రెండువేల స్థానాలకు జనసంఘం పోటీ చేయదలచినది.

1952సంవత్సరం జనరల్ ఎన్నికలలో 93పార్లమెంటరీస్థానాలకు, 717అసెంబ్లీ స్థానాలకు జనసంఘం అభ్యర్థులు పోటీ చేయగా మూడు లోక్ సభ స్థానాలను, 34 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొన్నారు

1957 సంవత్సరంలో జరిగిన జనరల్ ఎన్నికలలో లోక్ సభకు 138 మంది, అసెంబ్లీలకు 578 మంది జనసంఘం తరపున పోటీచేసారు. లోక్ సభకు నలుగురు, అసెంబ్లీలకు 46 మంది ఎన్నికైనారు.

1962 సంవత్సరం జనరల్ ఎన్నికలలో లోక్ సభకు పోటీ చేసిన 196 మందిలో 14 మంది, రాష్ట్రఅసెంబ్లీలకు పోటీచేసిన 1,140 మంది అభ్యర్థులలో 116 మంది విజయం సాధించారు.

గత ఎన్నికలలో జయాపజయాలు, ప్రస్తుతం తమ పార్టీకి ఉన్నప్రజాదరణకు ప్రతిబింబంకాదని జనసంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

గత ఐదేళ్ళలో పార్టీ సభ్యత్వం 7 లక్షల నుండి 13 లక్షలకు పెరిగినదని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

గత మూడు ఎన్నికలలో జనసంఘం ఉత్తరాది రాష్ట్రాలలో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ పంజాబ్ రాష్ట్రాలలోమాత్రమే దృష్టిని కేంద్రీకరించినదనీ, కాని ఇప్పుడు తమ పార్టీ పెక్కు ఇతర రాష్ట్రాలలో కూడా బాగా విస్తరించినదని ఆ ప్రతినిధి చెప్పారు.

1962 సంవత్సరం ఎన్నికలలో తమ పార్టీ చాలా తక్కువ స్థానాలకు పోటీ చేసినందున, ఆ ఎన్నికలలో జయాపజయాలను బట్టి జనసంఘం ప్రస్తుత పలుకుబడిని అంచనా వేయడం పొరపాటు కాగలదని ఆయన అన్నారు.

ఉదాహరణకు అస్సామ్, మద్రాసీ రాష్ట్రాలలో నాలుగేసి నియోజక వర్గాలలో మాత్రమే జన సంఘం అభ్యర్థులు పోటీ చేశారు. గుజరాత్, మైసూరు, పశ్చిమబెంగాల్ లోఒక్కొక్క రాష్ట్రంలో పోటీ చేసిన జనసంఘం అభ్యర్థుల సంఖ్య 25 నుండి 60 మధ్య ఉన్నప్పటికీ, ఒక్కరైనా గెలుపొందలేదు. అదేవిధంగా మహారాష్ట్రలో127 మంది పోటీ చేయగా ఒక్కరు కూడా ఎన్నిక కాలేదు.

దీనికిభిన్నంగా మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాలలో జనసంఘం అభ్యర్థులు కొందరు గెలిచారు. మధ్యప్రదేశ్ లో195అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసిన జనసంఘం అభ్యర్థులలో 41 మంది విజయం సాధించారు పంజాబ్‌లో 80 స్థానాలకు పోటీచేసి 8 స్థానాలను రాజస్థాన్‌లో 94 స్థానాలకు పోటీచేసి 

# వాణిజ్యభూమి

## మద్రాసుస్టాక్ మార్కెట్ లో దక్కన్ సుగర్స్ షేర్లకు గిరాకి

మద్రాసు, జనవరి 3

మద్రాసు స్టాక్ మార్కెట్ లో వ్యాపారం వాయిదాలకు మాత్రమే పరిమితమైంది. దక్కన్ సుగర్స్ వాటాల ధర మరో 5 పైసలు పెరిగి 6-35 వద్ద ముగిసింది. ప్లాంటింగ్స్‌లో బ్లూమౌంటెన్స్ వాటాలలో క్రిందటి ముగింపు ధర వద్దనే 2-07 బేరాలు జరిగాయి. మిగిలిన ప్లాంటింగ్స్ వాటాలలో వ్యాపారం జరగలేదు.

టెక్‌స్టయిల్స్‌లో లక్ష్మి మిల్స్ వాటాలలో ధరలలో మార్పులేకుండా బేరాలు జరిగాయి.

మిశ్రమ జాబితాలో ఇండస్ట్రియల్స్ సిమెంట్స్, కెమికల్స్ కంపెనీల వాటాలు విశ్వలంగా ఉన్నప్పటికీ ధోరణి నిదానంగా ఉంది.

నగదు జాబితాలో వాన్‌సుఖ్ టీ బెంగుళూరు పులెస్, మద్రాసు సిమెంట్స్ ఇ.ఐ.డి. సుగర్స్, మద్రాసు అల్యూమినియమ్. మద్రాసు రబ్బర్ కంపెనీల వాటాలకు మద్దతు లభించి వాటిధర పెరిగింది.

ముగింపుధరలు
(జనవరి 3)

బాయిబాజాబితా:-దక్కన్‌సుగర్స్ 6-35 బ్లూ అౌంటెన్స్ 2-07కొచ్చిన్ సులబార్స్ 6-90 కన్సాలిడేటెడ్ కాఫీ 26-60 డాక్టర్ లాసీ వ్యాలీ 3-32 పెరియ కరడుపై 3-60 లక్ష్మి99-00 మదుర 18-00 సౌత్ ఇండియా విస్కోస్114-00తిరువాన్కూరు రేయాన్స్ 12-50 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 16-90; ఆలోక్ టిల్యాండ్స్ 6-05 బాల్మియా సిమెంట్స్18-45ఇండియా సిమెంట్స్ 5-35 మెట్టూరు కెమికల్స్ 9-40.

నగదు జాబితా:- సెక్యూరిటీలు భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం 1985 93-50 4 1/2 శాతం (1986) 92-75 మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4శాతం 197095-004 1/2శాతం (1972) 95-00; 4 1/2శాతం(1974) 90-50,

బ్యాంకులు:-ఇండియన్ బ్యాంక్ 148-00; ఇండియన్ ఓవర్స్ బ్యాంకు 139-00; పంజాబ్ నేషనల్ బ్యాంకు 22-12

సుగర్స్:-ఆంధ్రా 12-40; కావేరి 84-50; ఇ.ఐ.డి. 17-75 కె. సి. పి. 12-50; మైసూరు. 9-90

రబ్బర్స్;-కైలాస్ 5-20; మలంకరా 27-75; రాజగిరి; 35-2 వైకుండం 26-44

టీ.-దేవపోలా 22-00; హైవే బూరయా 12-87; హైల్యాండ్ 12-66 వాన్‌సుఖ్ 24-25 పార్క్ సైడ్ 82-74; పేరిమేడ్ 24-25 యునైటెడ్ నీలగిరి 20-10

కాఫీ:-కాఫీ ల్యాండ్స్ 17-15; రాజేంద్ర 18-25

టెక్‌స్టయిల్స్:-బెంగుళూరు పులెస్ 131-50; బుకింగ్‌హామ్ 118-00; కోయంబత్తూరు కాటన్ 115-00; కోయంబత్తూరు వయోడీర్ 155-00; ధనలక్ష్మి 143-00; మెట్టూరు 155-00. ప్రేమియర్ 232-40; రాజలక్ష్మి 58-00; వాసంత 139-00; వెంకటేశ్ 127-76

సిమెంట్స్:-బిర్లా 11-50

కెమికల్స్:-ఫ్యాక్ట్స్ 4-30; తిరువాన్కూరు కెమికల్స్ 16-22

ట్రాన్స్‌పోర్ట్స్:- స్టాండర్డ్ మోటార్స్ 9-50. ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 175-00.

మిశ్రమజాబితా:- బిన్నీ 182-50, కార్బొరెండమ్ 178-00, మద్రాసు రబ్బర్ 10-25. ప్యారీ కన్జెక్షనరీ 2-38, ఫ్యాక్టీ ఇండియా 125-00, టెక్‌స్టూల్స్ 68-00, యునైటెడ్ బ్రెవెరీస్ 22-50. వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 105-31.

## కలకత్తా స్టాక్‌మార్కెట్

కలకత్తా, జనవరి 3

కలకత్తా స్టాక్ మార్కెట్‌లో చాలా చురుకుగా సాగిన వ్యాపారంలో పెక్కు ప్రముఖ కంపెనీల వాటాల ధరలు నిలకడగా పెరిగాయి. పెట్టుబడి మార్కెట్ అభివృద్ధి చెందగల అవకాశాలున్నాయనే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ ఇంజనీరింగ్ ఆసోసియేషన్ వార్షిక సమావేశంలో శ్రీ జి. డి. బిర్లా చేసిన ప్రసంగం కలకత్తా స్టాక్ మార్కెట్‌లో పెరుగుదల ధోరణికి దోహద మిచ్చింది. నిదానంగా ప్రారంభమైన వ్యాపారంలో పెక్కు కంపెనీల షేర్ల ధరలు క్రమేణా పెరుగుదల చూపాయి.

ముగింపు ధరలు (జనవరి 3)

క్లియర్డ్ సెక్యూరిటీలు:-

బిర్లాజనవరి 24-25:డన్‌లప్ రబ్బర్ 0-50; గెస్కిన్స్ విలియమ్స్ 17-35; కె. కె. కాటన్ 6-62; హిందుస్తాన్ మోటార్స్ 17-10, ఇండియన్ అల్యూమినియమ్ 28-05; కేశోరామ్ ఇండస్ట్రీస్ 21-75, ఇండియన్ కాపర్ 2-66; రోహటాసి ఇండస్ట్రీస్ 7 90, ఇండియన్ బర్న్ 20-02; [illegible] 38-20; బుర్రాకూరు బొగ్గు

## ఇంజినీరింగ్, టెక్నాలజీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు

తలిదండ్రుల ఆదాయ పరిమితి పెంచింపు

న్యూఢిల్లీ, జనవరి 3 [పి. టి. ఐ.]

ఇంజినీరింగ్, టెక్నాలజీలలో డిప్లొమా, డిగ్రీ కోర్సుల విద్యార్థులకు ప్రతిభను, ఆర్థిక స్థితిని బట్టి ఇచ్చే స్కాలర్ షిప్‌ల పథకం క్రింద వారి కుటుంబ ఆదాయ పరిమితిని నెలకు 625 నుండి 1000 రూపాయల వరకు ప్రభుత్వం పెంచింది.

విద్యార్థి తలిదండ్రుల ఆదాయం నెలకు వెయి రూపాయలపైగా ఉన్నట్టయితే అతనికి స్కాలర్ షిప్ మొత్తంలో సగం మాత్రమే ఇస్తారు.

ప్రతిభకు గుర్తింపుగా ఇచ్చే స్కాలర్ షిప్‌ల కోసం అభ్యర్థులు అందుకు అర్హతను కల్పించే పరీక్షలో ఒకే ప్రయత్నంతో ఉత్తీర్ణులు కావాలి ప్రథమ శ్రేణిలోగాని, 60 శాతం మార్కులతోగాని ఉత్తీర్ణులైన వారికే ఈ స్కాలర్ షిప్ లభిస్తుంది.

ఈ స్కాలర్ షిప్ డిగ్రీ కోర్సు విద్యార్థులకు నెలకు 75 రూపాయలు. డిప్లొమా కోర్సు విద్యార్థులకు నెలకు 50 రూపాయలు చొప్పునా లభిస్తుంది. ఈ విద్యార్థులకు బోధనా రుసుములుండి మినహాయింపు లభిస్తుంది.

1965-66 సంవత్సరంలో 3600 మంది విద్యార్థులకు ఈ స్కాలర్ షిప్‌లు ఇచ్చారు. వీరిలో 1850 మంది డిగ్రీ కోర్సు విద్యార్థులు 1750 మంది డిప్లొమా కోర్సు విద్యార్థులు ఉన్నారు. 1966-67 సంవత్సరంలో కొత్తగా 2035 మంది డిగ్రీ కోర్సు విద్యార్థులకు 1925 మంది డిప్లొమా కోర్సు విద్యార్థులకు ఈ స్కాలర్ షిప్‌లు ఇవ్వనున్నారు

## బస్సు రిజర్వు ఢీకొన్న ఫలితంగా ఇద్దరి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, జనవరి 3

ఇక్కడికి 8 మైళ్ళదూరంలో ఉన్న ఈస్నాగలు గ్రామంవద్ద ఒక ఆర్.టి.సి. బస్సు ఢీకొన్న ఫలితంగా ఈ రోజులో ప్రయాణం చేస్తున్న భద్రగడ్డ అంజనేయులు అనేవ్యక్తి వెంటనే మరణించాడు.

రిజర్వు డ్రైవర్ తీవ్రంగా గాయపడి జూబ్లీ చౌరస్తాకి ఆస్పత్రిలో చేర్చిన తరువాత రిజర్వు డ్రైవర్ కూడా మరణించాడు

బస్సు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఈబస్సులో ప్రయాణం చేస్తున్న 24 మంది గాయపడ్డారు. బస్సు పూర్తిగా చెడిపోయినది.

---

ఆంధ్రాఫౌండ్రి 9.5 శాతం 100-00, ఉషా ఫ్లోర్ 10 శాతం 50-00,

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ 4 3/4 శాతం (1976) 88-00, 4 1/4 శాతం (1970) 90-00, (1972) 88-00, 4 శాతం (1967) (95-00) (1968) 94-00, (1969) 92-00, (1971) 86-00, 5 1/2 శాతం (1977) 93-00, (1978) 91-25, హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00, 4 3/4 శాతం (1977) 88-00.

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

రైల్వేలు:- ఎస్.ఎస్. రైల్వే 5 శాతం 210-00 ఎస్.ఎస్. రైల్వే 6 శాతం 220-00.

## నగర మార్కెట్

హైదరాబాదు, జనవరి 3

రెడీ ధరలు:-

| | |
|---|---|
| ముడిబాలు | 158-00. |
| ముడిదం | 36-00. |
| వేరుసెనగ | 165-00. |
| వేరుసెనగ నూనె | 48-25. |
| వేరుసెనగ పిట్టు | 45-00. |

## యూనిట్ రేటు

బొంబాయి, జనవరి 3

రేపటిరోజున యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపు ధర 10-40 తిరిగి కొనుగోలు ధర 10-00.

## బొంబాయి మార్కెట్

మంగళవారం, 3-1-1967

| | |
|---|---|
| పెండిరెడి | 361-00 |
| లవంగాలు | 298-00 |
| మిరియాలు | 212-00 |
| పాదరసము | 7500-00 |
| పుదీన | 125-00 |
| కర్పూరం | 25-00 |

నూనెగింజలు రెడీ

| | |
|---|---|
| వేరుసెనగ పెద్దవి | 106-00 |
| నిజాం | 107-00 |
| కోరమాండల్ రెడి | 110-00 |
| అవిసె చిన్నవి | 88-00 |
| అవిసె పెద్దవి రెడి | 93-50 |
| అవిసెనూనె రెడి | 48-75 |
| ముడిబాలు (మద్రాసు) | 75-50 |
| ముడిబాలు పెద్దవి | 74-50 |
| వేరుసెనగ నూనె | 48-50 |
| కొబ్బెరనూనె రెడి | — |

# భూగర్భ జలసంపదను వెలికి తీయడానికై శ్రద్ధాసక్తులతో కృషి

## జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ భవన శంకుస్థాపనోత్సవంలో ప్రధాని ఇందిర విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 3

దేశం "వరుణదేవుని అనుగ్రహం కోసం అర్థనలు చాచుకొని ఉంటున్న" ప్రస్తుత స్థితిని తొలగించడానికై భూగర్భ జలసంపద ఉనికి కనుగొనడానికి భూభౌతిక శాస్త్రవేత్తలు తీవ్ర కృషి జరపాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు విజ్ఞప్తి చేశారు.

జూబిలీ హిల్స్ వద్ద నేటి సాయంకాలం 130 ఎకరాల విశాల భూభాగంలో నిర్మించనున్న జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ భవనానికి శంకుస్థాపన చేసూ, ఉజ్వల భవిష్యత్తుకు అంకురార్పణగల సమాజ శక్తిగల భూభౌతిక విషయ పరిశోధనను ప్రపంచమంతటా నిర్లక్ష్యం చేస్తున్నారని శ్రీమతి ఇందిర చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. గవర్నర్ శ్రీ పట్టంథాను పిళ్ళై, 54 వ భారత సైన్సు కాంగ్రెస్ మహిళా సందర్శకురాలుగా నగరానికివిచ్చేసిన వందలాది ప్రముఖ విజ్ఞానవేత్తలు ఈ సమావేశానికి హాజరైనారు.

భూభౌతిక పరిశోధన గురించి తాను ఆలోచించినప్పుడల్లా ఈ విజ్ఞానశాఖను ప్రపంచమంతటా నిర్లక్ష్యం చేస్తున్నారని అనుకోకుండా ఉండలేక పోతున్నానని శ్రీమతి గాంధి చెప్పారు ఆధునిక మానవుడు తాను నడుస్తున్న భూమిని లంఘిస్తున్న సముద్రాన్ని, అధిరోహిస్తున్న పర్వతాలను నిర్లక్ష్యంచేస్తూ అంతరిక్ష రహస్యాలను పరిశోధించడానికే అధికంగా ఆరాటపడుతున్నారని, ఈ విషయంపై ఆలోచించినప్పుడు మానవుడు ఇంకా బాహ్య ప్రపంచం మోజులోనే ఉన్నాడని బాధపడుతుందని ఆమె చెప్పారు.

ఈ సంస్థను పటిష్టం చేయడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం చేయడానికైనా వెనుదీయదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన అధ్యక్షోపన్యాసంలో హామీ ఇచ్చారు. 1961 లో ఈ సంస్థను హైదరాబాద్‌లో నెలకొల్పాలని నిర్ణయించినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం 150 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చిందనీ, అతరువాత నగరానికి 30 మైళ్ళ దూరంలో మరొక 100 ఎకరాలు కావాలని ఈ సంస్థ కోరగా దానిని కూడా అంగీకరించిందనీ ఆయన చెప్పారు. ఈ సంస్థకు ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందుతూనే ఉంటుందని కూడా ఆయన చెప్పారు.

వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ అత్మారామ్ ప్రసంగిస్తూ. నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య దారిద్ర్య నిర్మూలనమనీ, ఈ విషయంలో విజ్ఞాన శాస్త్రం ప్రముఖ పాత్రను నిర్వహించవలసి ఉన్నదనీ చెప్పారు.

జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ సంస్థాపనకోసం గత రెండు శతాబ్దాలుగా ప్రభుత్వం గైకొన్న వివిధ చర్యలను ఈ సంస్థ నిర్వాహక మండలి అధ్యక్షుడు డాక్టర్ కె. ఆర్. రామనాథన్ వివరించారు.

ఈ సంస్థ డైరెక్టర్ డాక్టర్ హరినారాయణ్ ప్రధానికి స్వాగతం చెబుతూ. భూభౌతికశాస్త్ర సిద్ధాంతాల విశ్లేషణ, ప్రయోగాత్మక పరిశోధనలకు ఈ సంస్థ అంతర్జాతీయమైనదని చెప్పారు. భారత ప్రభుత్వం 1949 లో స్థాపించిన పూర్వపు కేంద్ర భూభౌతికశాస్త్ర బోర్డు చేసిన రూపకల్పన, నిరంతర ప్రయత్నాల ఫలితమే నేటి ఈ సంస్థ అని చెప్పారు ఈ సంస్థలో ఇప్పుడు సుమారు 70 మంది శాస్త్రవేత్తలు పనిచేస్తున్నారనికూడా ఆయన తెలియజేశారు.

---

## సికిందరాబాదు విశ్వకర్మ సంఘం ఎన్నికలు

సికిందరాబాద్, జనవరి 3

సికిందరాబాదు విశ్వకర్మ సంఘ నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు డి. యాదగిరి, ఎ లక్ష్మీనారాయణ. బి. వెంకటాచారి సి. వెంకటేశం, ఎస్. బుచ్చిరాములు ప్రధాన కార్యదర్శి శ్రీ డి. గోపాలాచారి కార్యదర్శులు శ్రీయుతులు బి శ్రీరాములు సి. ఈశ్వరయ్య బి. కేశాద్రి యం. బాబూరావు కోశాధికారి శ్రీ కె. సత్యనారాయణ. సభ్యులు శ్రీయుతులు డి శివయ్య. బి. విఠల్, టి. బ్రహ్మాచారి. బి. వెంకటేశం, యం. భద్రాచలం. సి. శ్రీరాములు. వై. అంజయ్య వై. చంద్రయ్య, ఆర్. బ్రహ్మాయ్య. కె. వెంకటేశం. ఎస్. జగన్నాథం, ఎస్ బ్రహ్మాయ్య, ఎస్. సత్యనారాయణ. ఎస్. భద్రయ్య, ఎస్. రామమూర్తి. బి. శ్రీరంగం.

---

## ఇండోనీషియాలో విదేశీ చమురు సంస్థలపై ప్రభుత్వ పర్యవేక్షణరద్దు

జకార్తా, జనవరి 3 (రాయిటర్)

విదేశీ చమురు కంపెనీలపై ప్రభుత్వ పర్యవేక్షణ, అజమాయిషీలను విధిస్తూ పూర్వజారీ అయిన ఉత్తర్వును ఇండోనీషియా మంత్రి వర్గం నేడురద్దు చేసింది

కాల్టెక్స్ స్టాన్ వాక్ వెల్ కంపెనీలపై ప్రభుత్వ అజమాయిషీని పూర్వం సుకర్నో నేతృత్వాధికారం ఉన్న కాలంలో విధించటం జరిగింది.

## దొంగసర్టిఫికేట్లతో డాక్టర్‌గా పనిచేసిన చౌదరి అరెస్టు

బొంబాయి, జనవరి 3 (యు ఎన్ ఐ)

డాక్టర్ నంటూ దొంగసర్టిఫికేట్లు చూపించి ఆధ్వర్యం బొంబాయి రాష్ట్రాలలో వైద్య శాఖలో ఉన్నత పదవులను నిర్వహించిన పి.వి.ఆర్. చౌదరిని బొంబాయి నేరపరిశోధనశాఖ అధికారులు అరెస్టుచేసారు.

బొంబాయి పోలీసులు అందజేసిన సమాచారంపై చౌదరిని పిక్కటపలిలో అరెస్టుచేసారు. బొంబాయిలోని ఎం. ఎల్. ఎ. హాస్టల్ అనుపతిలో చౌదరి కొన్ని నెలల పాటు పని చేసారు. లోక్ మాన్య తిలక్ స్మారక అనుపతికి అనుబంధంగానున్న వైద్యకళాశాలలో "అనాటమీ" అధ్యాపకులు పనిచేశారు

సర్జన్ జనరల్ కార్యాలయం అభ్యర్థి యోగ్యతలను అర్హతలను ధృవపరచడం కోసం సర్టిఫికేట్లను తనిఖీ చేయడం ప్రారంభించినప్పుడు ప్రమాదాన్ని గుర్తించిన చౌదరి పరారీ అయ్యారు గతవారాంతంలో ఆయనను ఆంధ్రప్రదేశ్‌లోని ఒక గ్రామంలో పట్టుకున్నారు.

తనకు ఎం. బి. బి. ఎస్. ఎం. ఎస్. రాయల్ కాలేజి ఆఫ్ సర్జన్ ఫెలో డిగ్రీలు ఉన్నాయని చౌదరి చెప్పుకున్నాడు. మహారాష్ట్ర ప్రభుత్వంలోని ఉన్నతోద్యోగులకు మంత్రులకు కూడా చికిత్సచేసానని మెదడుకు సంబంధించిన వ్యాధులు. పుట్టు కురుపు నివుణుడనని కూడా చౌదరిచెప్పుకున్నారనిపోలీసులు ఆరోపించారు.

---

## సంగంఖుర్దు గ్రామ సభ

వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు

తాండూరు, జనవరి 3

తాండూరు తాలూకాకు చెందిన సంగంఖుర్దు గ్రామంలో, ఇటీవల స్థానిక సర్పంచ్ శ్రీ నారాయణ్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. పంచాయతి విస్తరణాధికారి శ్రీ ఎస్. వెంకటరెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ విఠల్ రావు (తాండూరు) సభకు హాజరైనారు రమారమి 80 మంది సభలో పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి సర్పంచ్ 1964, 1965 సంవత్సరాల ఆదాయ వ్యయ పట్టికను, ఆడిట్ రిపోర్టును చదివారు. మంచినీటి సరఫరా పథకం, విద్యుచ్ఛక్తి వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించారు. గ్రామప్రజల కోర్కెపై వజాజిపూర్, విశ్వనాథపూర్ గ్రామాలకు కమ్యూనిటీ రేడియోలు మంజూరు చేయాలని తీర్మానించారు. వ్యవసాయ కూలీలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని గ్రామ వర్గీలు చేసిన అభ్యర్థనను పరిశీలించారు.

---

# ఆందోళన విరమణకై రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి ప్రధాని ఇందిర విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3

ఆందోళనా విధానాలకు తక్షణం స్వస్తిచెప్పి వారి ఇబ్బందులను నివారించుకోవడానికై సముచిత మార్గాలనవలంబించి. అందుకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాలని యావద్భారతంలోని రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రధాని నేటి సాయంకాలం ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ. జీతాలు పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోరికల గురించి సదీర్ఘంగా చర్చించారు. పెదరింపులకు, ఆందోళనలకూ ప్రభుత్వమూ లొంగదని ఆమెచెప్పారు.

నిరాహారదీక్షలు, ఇతర పెదరింపులు తమ కోరికలను సాధించి పెడతాయన్న భావాన్ని ప్రజల మనస్సుల నుండి పూర్తిగా తుడిచివేయాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగాభావిస్తున్నది. ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరికను ఆమోదించిన పద్ధతి ఇటువంటి అభిప్రాయాలకు దారితీసిందని ఒక ఉత్తమ నాయకుడు అత్మాహుతి ఇచ్చిన తరువాతనే ప్రప్రథమ భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు చేశామనడం నిజమే. కాని ఆయన నిరాహార దీక్ష వల్లనే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందనుకోవడం పొరపాటు జరిపిన కాలవ్యయమ ఫలితం నిజానికి ఇది మన జాతీయోద్యమంలోని ఒక భాగమే. స్వాతంత్ర్యం లభించిన తరువాత భాషా ప్రయుక్తంగా దేశాన్ని పునర్వ్యవస్థీకరించమని కాంగ్రెసు ప్రజలకు వాగ్దానంచేసింది. అయితే అరాంతంలోనే దేశం రెండుగా విభజింపబడడంవల్ల మా ఇతర కార్యక్రమాలవల్ల మా ఈ వాగ్దానం అమలు పరచడంలోజాప్యం అలస్యం జరిగిందని శ్రీమతి ఇందిర వివరించారు.

రాష్ట్రంలో లక్షమంది కాలు పొందుతున్న ఉద్యోగుల గురించి ప్రస్తావిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల జీతాలలో తేడా ఉండడం అన్యాయమని ఆమె అంగీకరించారు. ఇది ఎంత తొందరగా తొలగిపోతే అంతమంచిది అని ఆమె అన్నారు.

కేంద్రప్రభుత్వం ఈ సమస్యనుచాలా కాలం క్రితమే పరిశీలించింది. కాని ధనాభావమే దీనికి అడ్డువస్తున్నది. ఈ తక్కువ జీతాల ఉద్యోగులకు సహాయం చేయడంలో వారి కష్టాలను మరింత పెంచే ఏ చర్యకూ ఎవ్వరూ తలపడరాదని ఆమె చెప్పారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షోపన్యాసంచేస్తూ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల అసంతృప్తిని గురించి ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వోద్యోగులకు, వీరికి జీతాలలో గల తేడాను తొలగించడానికై అఖిలభారత స్థాయిలో ఈ సమస్యను పరిశీలించాలని ఆయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

---

## చిక్కడ్‌పల్లిలో సాహిత్య గోష్ఠి

హైదరాబాదు, జనవరి 3

"పంచకళ్యాణి" రచయితల ప్రచురణ సమాఖ్య నేడు సమాఖ్య ఈమూడు సంస్థల సమిష్టి ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీన చిక్కడపల్లి ఆంధ్ర విద్యాలయం ఆవరణలో సాహిత్య గోష్ఠి జరిగినది.

ఈ గోష్ఠికి శ్రీ కోదార్య అధ్యక్షత వహించారు. ఈ యువరచయితల రచనలపై ఈ గోష్ఠిలో చర్చ జరుగుతుందనీ రచయితలను ప్రోత్సాహించే ఉద్దేశంతో ప్రతినెలా మొదటి ఆదివారం ఇటువంటి సమావేశాలు జరుపుతామని అధ్యక్షులు ప్రకటించారు.

శ్రీ కోదార్య, శ్రీ చంద్రమోహన్ శ్రీ రాంబాబుగారలు స్వీయరచనలు వినిపించారు. శ్రీయుతులు చక్రపాణి. కె.ఆర్.కె. మూర్తి, చంద్రమోహన్ గారలు పాట కచేరి జరిగినది.

వచ్చే సమావేశం ఫిబ్రవరి. 5వ తేదీన ఆంధ్ర విద్యాలయావరణలో సాయంకాలం 3-30 గంటలకు ప్రారంభమవుతుందని ప్రకటించారు.

---

# వాక్స్వాతంత్ర్యంగా మారిన ప్రజాస్వామ్యం

## వోటర్లు శుష్క వాగ్దానాలకు ముగ్ధులౌతున్నందుకు శ్రీ జి. యల్. మెహతా విచారం

బొంబాయి, జనవరి 3 (పి.టి.ఐ.)

ఎన్నికలు సమీపించగానే దేశంలో రాజకీయపార్టీల వైఖరి ఎలా మారుతుంది. శ్రీ జి.యల్. మెహతాగారక్కడ వర్ణించారు.

"తమను ఎన్నుకుంటే నీతి నిజాయితీలతో సమర్థతో పరిపాలన కొనసాగిస్తామని అవినీతిని నిర్మూలిస్తామని పార్టీ పార్టీ ప్రతిజ్ఞ చేస్తుంది. అభ్యర్థిని అందరూ వ్యతిరేకిస్తారు కదా? కనీసం దైవారాధన సమయంలోనయినా భక్తులకు పాపభీతి ఉంటుంది. ఐదేళ్ళకు ఒకసారియినా ఓటర్లకు "దళ" వస్తుంది అభ్యర్థులు ఓటర్లను ఆరాధిస్తారు. ఓట్ల కోసం బయల్దేరిన ఈ అభ్యర్థులు తమ యోగక్షేమాలకోసం పడుగూ ఉన్న శాపత్రయం చూచి వోటర్ల హృదయం ద్రవిస్తుంది."అని శ్రీ జి.యల్. మెహతా అన్నారు.

"రాజకీయాలంటే ధనవంతుల నుండి ధనం పేదలవద్ద వోట్లు సంపాదించే కళ అని పెరుకటి ఎవరోచెప్పారు. తమాషా ఏమంటే ధనికుల దోపిడి నుండి రక్షిస్తామని పేదలకు చెబుతారు. పేదల బాధ విరగడ చేస్తామని ధనికులకు ఎరజూపుతారు. చివరకు ఉభయుల నుండి తమకు కావలసినదిరాబట్టుకుంటారు. రాజకీయ నాయకులు వోట్లకోసం ప్రవంగాల ధోరణి పెంచిస్తారు. ధనంకోసం తమ నడవడి కార్యాచరణ మార్చుకుంటారు. మార్క్సిస్టు విప్లవవాదులతో సైతం రాజకీయులు కలవడానికి కరుడుగట్టిన మితవాదులకు జంకుఉండదు. టికెట్ లభించదని తెలిపోగానే కాంగ్రెసులో అంతా కుళ్ళు నిండినదని హడావుడిగా తెలుపుకుంటారు, చిరకాలంగా తమతో కలసి పనిచేసిన వారితో సహకరించడానికంటే బద్ధవ్యతిరేకులుగా ఉన్నవారితో చేతులు కలుపడానికే తిరుగుబాటు వర్గం వారు సిద్ధమౌతారు"

"లోగడచేసిన వాగ్దానాలను అమలు చేస్తామని తిరిగి వాగ్దానంచేస్తూ ప్రకటనలు చేస్తారు. ఈ ప్రవంగాలకు ముగ్ధులు కావడం మనకు అలవాటే, అత్యంత క్లిష్టమైన ఆర్థికసమస్యలను మాటలతో పరిష్కరిస్తాము. ప్రజాస్వామ్యవిధానం, సోషలిజం. స్వేచ్ఛా వాణిజ్యం జాతీయ స్వయంసమృద్ధి, ఇలా లెక్కలేనన్ని మాటలు ఉన్నవి ఈమాటలతోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నాము ప్రజాస్వామ్యం నేడు మాటలతో క్షీణిస్తూ ఆధారపడే "వాక్స్వాతంత్ర్యం"గా మారిపోయినదని ప్రెంచి ఆర్థిక శాస్త్రవేత్త ఫర్మిస్ ఎల్ విచారం వెలిబుచ్చారు"అని శ్రీ మెహతా అన్నారు.

శ్రీ జి. యల్. మెహతా నేడు ఇక్కడ రోటరిక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

ప్రజల కోర్కెలను గురించి చెబుతూ "ఏమీ ఇవ్వకుండా అన్ని లభించాలని కోరుకుంటాము. పైసా ఖర్చులేకుండా స్వర్గం అరచేతిలోకి రావాలని కోరుకుంటాము. విదేశాల నుండి ఎవరో గందర్వులు వచ్చి, మన ఒడిలో లడ్డూలు వర్షించేయాలని ధనం లేకుండానే అభివృద్ధి జరగాలి వనరులు లేక పోయినా పెద్ద పెద్ద ప్రణాళికలు కావాలి. ఖర్చులు పెంచాలిగాని పన్నులు తక్కువగానే ఉండాలి.

ఒక వైపు నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూనే మరొక వైపు క్రమేణి మెంటు కొనసాగాలి. పెట్టుబడిని ప్రోత్సహించము. పారుపుడిని అదాటేస్తే ఆ సొమ్మును కూడా పై సామీలకుండా వసూలు చేస్తాము. కాని పెద్ద మొత్తాలలో పెట్టుబడి లభించాలని శాపత్రయపడతాము. భూమిశిస్తు రద్దుచేస్తూనే భూమిని సేద్యార్థంగా అభివృద్ధి చేయాలని వాంఛిస్తాము. రైతుల ఆదాయం పెరగాలి. కాని వినియోగదారునికి మాత్రం తక్కువ ధరపై ఆహారధాన్యాలు విక్రయించాలి. క్రమించలేము కాని పలితం మాత్రం కావాలి. ఇది మన తత్వం" అని జి. యల్. మెహతా అన్నారు.

---

## గోవధనిషేధానికి సత్వర చర్యలు

### కేంద్రానికి నగర గోసేవా మండలి విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 3 (పి.టి.ఐ)

గోవధనిషేధానికి సత్వరమే సమర్థవంతమైన చర్యలు గైకొనడంద్వారా జగద్గురు శంకరాచార్య తదితరుల ప్రాణాలు కాపాడాలని ప్రధానికేంద్ర హోమ్‌మంత్రికి విజ్ఞప్తిచేస్తూ నగరంలోని గోసేవా మండలి నేడు టెలిగ్రాములు పంపింది.

గోరక్షణకురాజ్యాంగంలోవిర్దేశించిన ఆదేశిక సూత్రాన్ని అమలుపరచకపోవడంవల్ల గోసేవామండలి విచారం ప్రకటించింది.

---

## వి.పి. జోషి అరెస్టు

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

గోరక్షా మహాభియాన సమితికార్యదర్శులలో ఒకరైన శ్రీ వి.పి. జోషిని పోలీసులు నేడు డిటెన్యూ చట్టం క్రింద అరెస్టు చేసారు.

---

## బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌కు కోర్టు సమన్లు

కలకత్తా, జనవరి 3 యుఎన్ఐ

కలకత్తా క్రికెట్ టెస్ట్‌పోటీ రెండవ రోజు ఆట సందర్భంలో దౌర్జన్య సంఘటనలు జరగడానికి దారితీసే రీతిలో నిర్లక్ష్యంగా ప్రవర్తించిన వేరంపై విచారణకుగాను కోర్టుకు హాజరుకావలసినదని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గ సభ్యులకు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు నేడు సమన్లు జారీచేసారు.

---

## డీసెల్ రైలు ఇంజన్‌కు "లాల్ బహాదుర్"అని నామకరణం

వారణాసి జనవరి 3 పి.టి.ఐ

వారణాసిలోని డీసెల్ రైలుఇంజన్ కర్మాగారంలో తయారయిన 100 ఇంజన్‌కు "లాల్ బహాదుర్" అని పేరు పేరు పెట్టారు. స్వర్గీయ లాల్ బహాదుర్ శాస్త్రి పూర్వం ఒకప్పుడు రైల్వే శాఖమంత్రిగా పని చ

బాలాజీ పంచాంగం 1967
శ్రీ బాలాజీ యిందస్త్రీ...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ

## వేలము ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియపరచడమేమనగా జన్నారం అటవీ నుండలమునకుచెందిన 1966-67 సం॥ తిన్నింగు కోపులు మరియు ఇతర కర్ర అటవీ శాఖాధికారి జన్నారం గారిచే కాని లేక వారి అనుమతిపొందిన ఇతర అధికారిచే గాని తేది:9-1-1967 11 గం॥ జన్నారం అటవీ క్షేత్రాధికారి కార్యాలయములో, 12 గం॥ ఇందన పెల్లి అటవీ క్షేత్రాధికారి కార్యాలయములో మరియు 2 గం॥కు తాళ్లపేట అటవీ క్షేత్రాధికారికార్యాలయములో బహిరంగ వేలమునందు విక్రయించబడును. వివరములు అటవీ శాఖాధికారి కార్యాలయము నుండి కాని లేక పైన పేర్కొనబడిన అటవీ క్షేత్రాధికారి కార్యాలయమునుండి వ్యక్తిగతముగా కాని లేక పోస్టుద్వారా కాని పొందవచ్చును.

(వై. యం. రంగారావు)
అటవీశాఖాధికారి
జన్నారం

## అంజలి

జనరల్ బజార్, సికిందరాబాద్
ఫోన్: 74315
ఉదయం 10-30కు ప్రత్యేక ఆట
ఎన్.టి.టి. వారి
**గులేబకావళికథ**
ఎన్.టి. రామారావు, జమున, రాజనాల
పద్మశాఖం
రేట్లు: రు.0-50, 1-00, 1-40, 1-80
6-1-67 నుంచి "గురువును మించిన శిష్యుడు"

నేడే ! డండి !

ప్రజా
మొనగాళ్లకు మొనగాడు
రీగల్ - హైదరాబాద్
జగత్ - హైదరాబాద్
ఆటలు: 6-30, 9-30

అందరూ చూడవలసిన చిత్రం!
తేన మనసులు
డైరెక్షన్:- కృష్ణశర్మ పంజు
శోభన్‌బాబు - జయలలిత
శనివారం

దీపక్ - హైదరాబాద్
2-00 ... 6-30
అలంకార్ - సికింద్రాబాద్
2-00, 6-00, ...
శ్రీనివాస్ వరంగల్ | ప్రభాత్ కొత్తగూడెం
అశోక్ నిజామాబాద్ | రోజ్ కరీంనగర్

# హరిద్వార్ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం

హరిద్వార్, జనవరి 3 (పి.టి.ఐ) మత ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన హరిద్వార్ సమీపంలో రాణిపూర్ వద్ద నిర్మించిన భారీవిద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీకి కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ప్రారంభోత్సవం జరిపారు. దేశంలో భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాలన్నింటిలోకి ఇది పెద్దది.

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి అనుబంధంగా ఉండే సెంట్రల్ ఫౌండ్రీ ఫోర్జ్ అనే ముఖ్యమైన ఫ్యాక్టరీకి శ్రీ సంజీవయ్య ఇదే సందర్భంలో శంకుస్థాపన కూడా జరిపారు. భోపాల్, హైదరాబాద్, తిరుచిరపల్లి భారీఫ్ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలకుకావలసినవట్టేలు ఇతర పరికరాలను ఈ ఫ్యాక్టరీలో తయారు చేస్తారు.

సోవియట్ యూనియన్ సహకారంతో నిర్మించిన భారీవిద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీకి నిలువంది గృహాలకు కరికోట్ల రూపాయలు వ్యయమైనాయి.

విద్యుత్ పరికరాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధనలో ఈ ఫ్యాక్టరీ ఒక ముఖ్యమట్టమని శ్రీ సంజీవయ్య ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతాకృపలానీ తమ ప్రసంగాలలో అభివర్ణించారు. దేశంలో విద్యుచ్ఛక్తి వినియోగం హానాటికి పెరుగుతున్న దృష్ట్యా అవసరాలను తీర్చడానికి ఈ ఫ్యాక్టరీ తోడ్పడగలదని శ్రీ సంజీవయ్య చెప్పారు. విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న వస్తువులకు బదులు అట్టి వస్తువులను స్వదేశంలో ఉత్పత్తి చేయడానికినంకల్పించిన కార్యక్రమాన్ని శీఘ్రంగా కొనసాగించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇంజనీర్లను శ్రీసంజీవయ్య కోరారు.

సోవియట్ ప్రతినిధి (శ్రీ) వి.ఎన్. పాపినిన్ ప్రసంగిస్తూ భారత, సోవియట్ ప్రజల మధ్య అవిభాజ్యమైన స్నేహసంబంధాలకు ఈ ఫ్యాక్టరీ మరొక నిదర్శనమని అన్నారు.

హైడ్రో, థర్మల్ రెండు రకాల విద్యుత్ కేంద్రాలకు అవసరమైన జనరేటర్లను, ఉరైవ్లను, మోటార్లను ఈ ఫ్యాక్టరీలో తయారు చేస్తారని ఫ్యాక్టరీ చైర్మన్ శ్రీ డి.సి. పైహాన్ చెప్పారు.

## కృష్ణమీనన్, పాటిల్ ప్రభృతులతో పోటీ చేసే జనసంఘ అభ్యర్థులు

న్యూఢిల్లీ జనవరి 2 [పి. టి. ఐ] మహారాష్ట్ర, హర్యానా, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రాలనుండి లోక్‌సభ అసెంబ్లీస్థానాల అభ్యర్థుల జాబితాను భారతీయ జనసంఘం కేంద్రపార్లమెంటరీ బోర్డు నేడు విడుదల చేసింది.

నేడు విడుదల చేసిన జాబితాలో 29 మందిపేర్లున్నాయి. శ్రీయుతులు వి. కె. కృష్ణమీనన్, ఎస్. జి. బార్వే ప్రభృతులు పోటీచేయనున్న ఈశాన్య బొంబాయి లోక్‌సభ స్థానానికి శ్రీ ముకుందరావు మందరావు అగాస్కరను ఈ పార్టీ ఎంపిక చేసింది.

రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ పోటీ చేయనున్న దక్షిణ బొంబాయి లోక్‌సభ స్థానానికి డాక్టర్ చంద్రశేఖర్ అగర్వాల్‌ను ఎంపిక చేసారు. పశ్చిమోత్తర బొంబాయినుండి డాక్టర్ సురేశ్‌చంద్ర చతుర్వేదీ పోటీ చేస్తారు.

ప్రస్తుతలోక్‌సభ సభ్యుడు స్వామి రామేశ్వరానంద్ హర్యానాలోని కర్నాల్ నియోజక వర్గంనుండి పోటీ చేస్తారు.

## ఇజ్రాయిల్, సిరియా మధ్య తిరిగి పోరాటం

టెల్ అవీవ్, జనవరి 3 (రాయిటర్) గలిలీ సముద్ర ఉత్తర తీర ప్రాంతంలో ఇజ్రాయిల్, సిరియా బలాల మధ్య నిన్న తిరిగిపోరాటం చెలరేగింది:

## నోటీసు

సుమారు 1250 వ్రాత పుటల పంక్తిక ఆంధ్ర మహాభారతము ముద్రణమునకు సిద్ధముగా నున్నది. దానిని ముద్రియంటకు హైదరాబాదు, సికందరాబాదు జంట నగరములలో ముద్రాపకులవర్ధనుండికోటేషన్స్ (Quotations) కోరబడుచున్నవి. ముద్రణ విషయమై విశేష వివరములు కావలసిన వారు మనియార్డరుద్వారా రూ 2/- (రెండు రూపాయలు) ఈ క్రింది చిరునామాకు పంపినచో ఆ వివరములు వారికి పంపబడును.

బి. రామరాజు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
ఆంధ్ర మహాభారత ప్రోజెక్టు
ఉస్మానియా విశ్వవిద్యాలయము
హైదరాబాదు-7.

# గోవధ నిషేధానికి ప్రభుత్వం విముఖంకాదు

(1వ పేజీ తరువాయి)

శంకరాచార్యులు ప్రస్తావించేందుకు ప్రభుత్వం కొత్తయత్న మేమైనా చేస్తుందా అని ప్రశ్నించగా: ఈ విషయమై జగద్గురువులకు పెక్కుసార్లు ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని ఆమె అన్నారు. గోవధ నిషేధానికై ఇంతవరకు శాసనాలు చేయని రాష్ట్రాల ముఖ్యమంత్రులను సమావేశపరచి ఈ విషయంపై సత్వరమే చర్య గైకొనవలసిన అవశ్యకతను వారికి నచ్చచెప్పటానికి ప్రభుత్వం లోగడ ప్రకటించినట్లుగా సంసిద్ధంగానే ఉన్నదని ఆమె వివరించారు.

గోవధ నిషేధ సమస్యపై పర్యవసించ ప్రతిష్టంభనవల్ల కాంగ్రెసు కోల్పోన్ని వోట్లను కోల్పోగలదని ఒక విలేఖరి పేర్కొనగా. ఇది కేవలం వోట్లకు సంబంధించిన సమస్యే కాదని ప్రధాని అన్నారు. ఇది ఆర్థిక సమస్య పశువుల సంక్షేమం. పశుపోషణలలో ముడిపడి ఉన్నది అని ఆమె అన్నారు.

ఈ విషయంపై ప్రభుత్వవైఖరిని పార్లమెంటులో స్పష్టంచేయడం జరిగింది అని ఆమె వివరించారు.

పార్టీ అభ్యర్థుల నిర్ణయం అనంతరం వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు నుండి మూకుమ్మడిగా వలువురు నిష్క్రమించటం గురించి ప్రశ్నించగా, లోగడ జనరల్ ఎన్నికలవట్టిశంలే ఈ వర్గీయం ఎక్కువమంది ఆలా పార్టీ వదలి వెళ్ళిపోయారన్న అభిప్రాయంతో తాను ఏకీభవించజాలనని ప్రధాని అన్నారు.

కాంగ్రెసు నుండి శ్రీ కృష్ణమీనన్ వైదొలగడంపట్ల విచారం వ్యక్తపరుస్తూ ఆయన చాలా ఒంటెత్తుపోకడగలవ్యక్తి అని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన పోపలిస్టు విధానాలను పూర్తిగా అమలుజరపలేకపోయిందన్న శ్రీమీనన్ విమర్శ కొంతవరకు నిజమే "అని ప్రధాని ఒప్పుకొన్నారు. అయితే పెక్కు చిక్కులున్నాయనే విషయం గుర్తుంచుకోవాలని ఆమే అన్నారు.

కాంగ్రెసు లోను, వెలుపల కూడాపోపలిజాన్ని వ్యతిరేకించే శక్తులున్నాయనీ, అదిగాక, దేశంలో దుర్భిక్షం, పాకిస్తాన్‌తో యుద్ధం, ప్రభుత్వ కార్యక్రమం అమలు విషయంలో ప్రజలందరినీ కలుపుకొని పోవలసిన అవసరంవంటి అంశాలన్నీ ఉన్నాయని ప్రధాని అన్నారు. శ్రీమీనన్ వైదొలగక పూర్వం కాంగ్రెసుకు ఉన్న విధానాలు ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయని ఆమె వివరించారు.

రానున్న ఎన్నికలలో కాంగ్రెసు విజయావకాశాలు చాలా హెచ్చుగా ఉన్నాయనీ, కేరళలో సైతం గట్టిగా యత్నిస్తే మంచి ఫలితాలే కలుగవచ్చుననీ, ప్రధాని అన్నారు. మొత్తంమీద కాంగ్రెసు మెజారిటీ బహుకొద్దిగాతగ్గవచ్చునే మోకాని, తిరిగి అధికారంలోకి రావడం మాత్రం తథ్యమని ఆమె అన్నారు.

కాంగ్రెస్‌లోని ముఠాలవల్ల ఎన్నికలలో కాంగ్రెసు విజయావకాశాలు దెబ్బ తింటాయనిశానుభావించడంలేదని ఆమె అన్నారు. టిక్కెట్ల వ్యవహారం పరిష్కారమైనది గనుక. ఇప్పుడిక ముఠాతత్వంఉండరాదని ఆమెఅన్నారు. పార్టీలోనివారే ఎన్నికలలో అధికార అభ్యర్థులకు వోని కలిగించగలరని తాను అనుకోవడం లేదని ఆమె అన్నారు.

కాంగ్రెస్ కొంతకాలంపాటు పరిపక్షంగా వ్యవహరించడం మంచిదని కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటించిన అభిప్రాయంతో తాను ఏకీభవించనని ప్రధానిఅన్నారు.

కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్రాలలో కాంగ్రెసేతర పార్టీల ప్రభుత్వాలను కొనసాగనీయలేదని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీపంబూద్రిపాద్ వ్యక్తపరచిన అనుమానం పై వ్యాఖ్యానించవలసిందని కోరగా:- "అది నిజం కాదు. వారు ఏ విధంగా వ్యవహరిస్తారనేదానిపై ఆధారపడి ఉంటుంది" అని ప్రధాని అన్నారు.

## నిజాం చక్కెర ఫ్యాక్టరీ యెదుట మంజీత్ సింగ్ బైఠాయింపు సమ్మె

షక్కర్ నగర్, జనవరి 3

నిజాం చక్కెర ఫ్యాక్టరీ సింహద్వారం యెదుట శ్రీ మంజీత్‌సింగ్, డిసెంబరు 26వ తేదీ ఉదయం రమారమి వెయ్యి మంది కార్మికుల సమక్షంలో బైఠాయింపు సత్యాగ్రహం జరిపారు. నిజాం చక్కెర ఫ్యాక్టరీలో ఒకటవ యూనిట్‌కు చెందిన 800 మంది కార్మికులను ఫ్యాక్టరీ పాలక వర్గం పని నుండి తొలగించినందున నిరసనగా శ్రీమంజీత్‌సింగ్ బైఠాయింపు సమ్మె జరిపారు. ఐ.ఎన్.టి.యు.సి. యూనియన్ ఉద్యోగం నుండి తొలగించిన వారిని తిరిగి పనిలో చేర్చుతూవాలని ఫ్యాక్టరీ పాలక వర్గానికి నోటీసును జారీచేసింది.

## జ్యోతిర్మఠం శంకరాచార్యుల దీక్ష వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 3 (పి. టి. ఐ) నేడు నిరాహారదీక్ష ప్రారంభించదలచిన జ్యోతిర్మఠం శంకరాచార్య తనదీక్షను వాయిదా వేసారని గోరక్షా మహాభియాన సమితి ప్రకటించినది.

గోవధ నిషేధ సమస్యపై కేంద్ర ప్రభుత్వంలో చర్చలు జరిగేవరకు బదరీనాథ్ జ్యోతిర్మఠానికి చెందిన జగద్గురు శంకరాచార్య తమ దీక్షను వాయిదా వేసారని నేడు ప్రకటించారు.

పూరీ శంకరాచార్య దీక్షపట్ల సానుభూతిగా తాను నేడు నిరాహారదీక్ష ప్రారంభించగలనని జ్యోతిర్మఠం శంకరాచార్య లోగడ ప్రకటించారు.

గోరక్షా మహాభియాన సమితి అగ్రనాయకులు నిన్న బృందావన్‌లో సమావేశమై గైకొన్న నిర్ణయం మేరకు జ్యోతిర్మఠం శంకరాచార్య తనదీక్ష వాయిదా వేసారు.

ఆర్. యస్. యస్. అధినేత గురూజీ గోల్వాల్కర్, స్వామి కరపాత్రజీ, రామకృష్ణ బజాజ్ ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

దేశంలో గోవధను సంపూర్ణంగా నిషేధించాలన్న డిమాండ్‌ను మూర్తీభవించాలన్న ఆకాంక్షను సూచించే విధంగా నయినా ప్రభుత్వం అంగీకరించే వరకు ఆందోళనను కొనసాగించాలని ఈ సమావేశం నిర్ణయించినది.

# మిజో కొండలలోని పల్లె ప్రాంతాల ప్రజలను పెద్ద గ్రామాలకు తరలింపు

## విద్రోహులనుండి రక్షణ కల్పించడానికై నేడే రక్షణ దళాల కార్యక్రమం ప్రారంభం

కలకత్తా, జనవరి 3 పిటిఐ

అస్సాంలో అశాంతికి నిలయంగా ఉన్న మిజో కొండ జిల్లాలోని ప్రజలలో భద్రతాభావాన్ని పెంపొందింపజేయడానికై రేపు ఉదయం నుండి ఈ జిల్లాలో భద్రతాదళాలు పని ప్రారంభిస్తాయని తూర్పు మండలం అధికారి లెఫ్టినెంట్ జనరల్ ఎస్. హెచ్. ఎఫ్. జె మానెక్ షా నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

భద్రతా దళాలు ప్రారంభించనున్న కార్యక్రమ స్వరూపాన్ని వివరిస్తూ ఈ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో దూరదూరంగా చిన్న చిన్న పల్లెలలో ఉన్న ప్రజలను పెద్దగ్రామాలకు తరలించాలని అనుకొంటున్నామని ఆయన చెప్పారు. దీనివల్ల మిజో జాతీయ సంఘటనకు చెందిన విద్రోహుల దాడులనుండి ప్రజలకు భద్రతాదళాలు మరింత రక్షణను కల్పించగలుగుతాయని ఆయనచెప్పారు.

వైఢాంట్లే, లుంగ్‌లేల మధ్య 196 మైళ్ళ భూభాగానికి ఇటు అటు మరో పదిమైళ్ళ ప్రాంతానికి మొత్తంమీద సుమారు రెండు వేల చదరపుమైళ్ళ ప్రాంతానికి ఈ కార్యక్రమం విస్తరింపజేయదలచుకొన్నట్టుజనరల్ మానెక్ షా చెప్పారు.

గత సంవత్సరం మార్చి 1వ తేదీన మిజో జాతీయ సంఘటన విపలంగా తిరుగుబాటుజరిపినప్పటినుండి ఈజిల్లాలో శాంతి భద్రతలను తిరిగి నెలకొల్పడానికై పౌర పరిపాలనాధికారులకు సహాయం చేయడానికి సైన్యం పని చేసున్నారని ఆయన చెప్పారు. భద్రతా దళాలు రంగంలోప్రవేశించినకారణంగా మిజో జాతీయ సంఘటన చిన్న చిన్న ముఠాలుగా చీలిపోయిందని ఆయన చెప్పారు. ఈముఠాలు సుదూరప్రదేశాలలోని పశాంత ప్రాంతాలకు చేరుకొన్నాయనీ అందువల్ల అవి నిస్పృహకు గురియౌతున్నయనికూడా ఆయనచెప్పారు.

ఈ సంఘటన తన ఉద్యమాన్ని పదో ఒక విధంగా కొనసాగిస్తూనే ఉన్నదనీ, ముఖ్యంగా దూరదూరంగా ఉన్న చిన్న చిన్న పల్లెలలోని ప్రజలపై దాడులు జరుపుతూ వారిని బాధిస్తున్నదనీ ఆయన చెప్పారు. తమ హింసా చర్యలను అంగీకరించని, తమకు తోడ్పడడానికి ఒప్పుకోని ప్రజలను ఈ ముఠాల మనుష్యులు హింసిస్తున్నారు. ఎత్తుకు పోతున్నారు, చంపుతున్నారు అని ఆయన వివరించారు. ఈ ముఠాలకు డబ్బు, ఆహారం కొరత ఏర్పడడంవల్ల భద్రతాదళాల కేంద్రాలు లేని ప్రాంతాలలోని పల్లెలలో బాటిలు దోపిడీలు చేస్తున్నారని కూడా ఆయన చెప్పారు.

కొత్తగూర్చబడుతున్న గ్రామాలలో ప్రజల పునరావాసానికై ప్రభుత్వం చేతనైన సహాయమంతా చేస్తుంది. ప్రజలు పూర్తిగా నిలదొక్కుకొనే దాకా వారికి ఉచితంగా ఆహారం సరఫరా చేస్తారు. వైద్య సహాయం గృహ నిర్మాణానికి అవసరమైన వస్తు సామాగ్రిని ఉచితంగా సరఫరా చేస్తారు. ఈ విధంగా పొందించిన గ్రామాలలో పాఠశాలలు, ప్రార్థనామందిరాలు, వ్యవసాయం చేసుకోవడానికి భూములు, విత్తనాలు చౌకధరల దుకాణాలు, పని చేయడానికి ముందుకు వచ్చిన వారికి తగిన వేతనాలపై పని కూడా కల్పిస్తామని ఆయన వివరించారు.

## గోవధ నిషేధోద్యమ కార్యకర్తల అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

ప్రజల అభిమానానుసారం ఇంత వరకు గైకొన్న చర్యలను,ఆమె వివరించారు. గోహత్యా నిషేధానికి శాసనాలు అమలులో ఉన్న రాష్ట్రాలలోనే యీ ఆందోళనలు లేవదీయడం ఆశ్చర్య కరమని ఆమె అన్నారు

ప్రభుత్వం ఎట్టి విపత్తు సంభవించరాదని భావిస్తున్నదని. జగద్గురు శంకరాచార్యను దీక్షవిరమించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నదని. ప్రస్తుతం కొనసాగుతున్న చర్చల ఫలితంగా సమస్య పరిష్కారం కాగలదనే ఆశిస్తున్నానని శ్రీమతి గాంధీ అన్నారు.

ఆందోళనల నిర్వహణకై చెప్పించే మొత్తంతో "గోశాల"లు ఏర్పాటు చేసిన [illegible] గోపురక్షణకై ఎక్కువ సేవ [illegible] ఉండేవారని ప్రధాని అ[illegible]

[illegible] మోహన్‌గార్డులు, పరిస్థితిని అదుపు[illegible] తీసుకువచ్చారు. పోలీసులు అరుగురు వ్యక్తులను నిర్బంధంలోకి తీసుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధానికి స్వాగతం చెబుతూ గోహత్యా నిషేధానికై ప్రభుత్వంగైకొన్న చర్యలను వివరించారు.

## నిజామ్‌తో ప్రధాని సమావేశం

హైదరాబాద్, జనవరి 3 (పి.టి.ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు కింగ్‌కోఠీకి వెళ్ళి నిజామ్‌తో సమావేశమైనారు. ఆయనతో ప్రధాని పదినిమిషాలపేపు సంభాషణలు జరిపారు.

## జూలై లోరిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ గాఎల్.కె.ఝా పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 3 (పిటిఐ)

శ్రీ పి.సి.భట్టాచార్య స్థానే రిజర్వు బ్యాంకు గవర్నర్ పదవీ బాధ్యతలను ప్రధాన మంత్రి కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా జూలై ఒకటవ తేదీన స్వీకరిస్తారని ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది.

## మూడవక్రికెట్ టెస్ట్‌లో ఆస్ట్రేలియా విద్యార్థులపై ఇండియా గెలుపు

న్యూఢిల్లీ, జనవరి 3 (యుఎస్ ఐ)

భారత స్కూలు విద్యార్థుల జట్టు ఆస్ట్రేలియా స్కూలు విద్యార్థులజట్టుపై మూడవ క్రికెట్ టెస్టులో ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించినది.

మద్రాసులో జరిగిన తొలి టెస్టు హైదరాబాద్‌లో రెండవ టెస్టు డ్రా అయిన విషయం పాఠకులకు విదితమే.

## కలకత్తా టెస్ట్‌లో వికెట్ నష్టానికి ఇండియా 89 పరుగులు

కలకత్తా, జనవరి 3 (పి. టి. ఐ)

వెస్ట్ ఇండీస్ జట్టుతో కలకత్తాలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ మూడవరోజు నేడు ఆటముగింపు సమయానికి భారతజట్టు వికెట్ నష్టానికి 89 పరుగులుచేసిన భారతజట్టు మధ్యాహ్నం 2 గంటలకు బ్యాటింగ్ మొదలు పెట్టినది. అంతకుముందు వెస్ట్‌ఇండీస్ జట్టు 390 పరుగులకు ఔట్ అయినది.

# ప్రధాని ఇందిరాగాంధీకి నగరంలో ఘనస్వాగతం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 3

ప్రధాని ఇందిరాగాంధీకి నేడు ఇక్కడ బేగంపేట విమానాశ్రయంలో వేలాది మంది ప్రజలు ఘనస్వాగతమిచ్చారు.

రాష్ట్రంలో రెండు రోజులపాటు పర్యటించడానికై శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ఇక్కడికి వచ్చారు.

ప్రధాని ప్రయాణంచేసిన విమానం ఉదయం 11 గంటల 10 నిమిషములకు అనగా పదినిమిషములు ఆలస్యంగా బేగంపేట విమానాశ్రయం చేరినది.

ఆమె రెండవ కుమారుడు రాజీవ్, పార్లమెంటు సభ్యుడు కె.వి. ముత్యాలరావు కూడా ఇదే విమానంలో ఆమె వెంటవచ్చారు.

గవర్నర్ పట్టంతానుపిళ్లై శ్రీమతి పొన్నమ్మ తానుపిళ్లై, ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీమతి కాసు రామవమ్మ నగరమేయర్ మీర్ అక్బర్ అలీ నాన్సీ ప్రభృతులు ప్రధాని ఇందిరా గాంధీకి స్వాగతమిచ్చారు.

ఆ తరువాత శాసనసభ స్పీకర్, శాసనమండలి అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రులు, పెక్కుమంది అధికారులు, అనధికార ప్రముఖులను ప్రధానికి పరిచయం చేసారు.

కాంగ్రెసు ఉపాధ్యక్షుడు (శ్రీ) వి. వి. రాజు, ప్రిన్స్ ముకరంజా సైన్స్ కాంగ్రెసు సూతవాధ్యక్షుడు ప్రొఫెసర్ టి. ఆర్. శేషాద్రి ఉస్మానియా వైస్‌చాన్సలర్ డాక్టర్ డి. యస్. రెడ్డి, సైన్స్ కాంగ్రెసు స్థానిక కార్యదర్శి డాక్టర్ యస్. వి. సుబ్బారావు కూడా విమానాశ్రయానికి వచ్చారు.

విమానాశ్రయానికి వచ్చిన అధికారులలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కె. యస్. అనంతరామన్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఏ. కె. కనుమియార్, ఆంధ్రసబ్ ఏరియా కమాండర్ కర్నల్ హుసేన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ కె. రామదేవరావు కలరు.

స్వాగత కార్యక్రమం ముగిసిన తరువాత ప్రధాని ఇందిరాగాంధీ రాజ్‌భవన్‌కు బయల్దేరారు. పైకప్పులేని కారులో ఆమె ప్రయాణంచేసారు. గవర్నర్ కాసుపిళ్ళై ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి కూడా అదేకారులో ఆమె వెంట బయల్దేరారు.

ప్రధాని దర్శనంకోసం దారిడుదుగునా వేచియున్న వేలాదిమందిప్రజలు, మహిళలు, బడిపిలలు ఆమె కారు రాగానే హర్షధ్వానాలు చేసారు.

దారిపొడుగునా స్వాగతద్వారాలు నిర్మించారు. తోరణాలు కట్టారు.

## అభివృద్ధి పథకాలలో శాస్త్రవేత్తల పాత్ర

(1వ పేజీ తరువాయి)

శ్రేయస్సు దృష్ట్యా ఉచితమవుతుంది. కాబట్టి అటువంటి విషయాలలో అన్ని సమయాలకు వర్తించే సూత్రం ఉండరాని ఆమె వివరించారు.

దారిద్ర్య నిర్మూలనా కృషిలో వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్రాలను వినియోగించడమనే కష్టమైన కార్యక్రమాన్ని మనం నిర్వహించ వలసి ఉన్నది. ప్రస్తుతం అధికాహారోత్పత్తి పారిశ్రామికాభివృద్ధికార్యక్రమాలలోమునిగిఉన్నాము పారిశ్రామికాభివృద్ధికి ముడి పదార్థాలను స్వయంగా వినియోగించుకొనడం అవసరం మేలురకమైన విత్తనాల రసాయనిక ఎరువులు మొదలైన వాటిని ఉపయోగించడమనేది వ్యావసాయిక విప్లవంలో అనంత ప్రధానమైనది. శాస్త్రీయమైన పద్ధతులలోవ్యవసాయం చేసే రైతుకు మేలురకమైన విత్తనాలు సమకూర్చే పరిశోధనలు, రసాయనిక శాస్త్ర నిపుణులూ, ఇంజనీర్ల సహాయం అవసరం పురాతన పద్ధతుల స్థానే శాస్త్రీయ పద్ధతులను అవలంభించేట్టు ప్రజల దృక్పథం మారడం అన్నిటికంటే ముఖ్యం మన రైతాంగం ఆ మార్పు కనిపించడం హర్షదాయకమని ప్రధాని అన్నారు.

అభివృద్ధికి, విజ్ఞానానికీకూడా శాస్త్రజ్ఞులే మార్గంచూపుతారు. మనదేశంలో దారిద్ర్య నిర్మూలనా కృషిలో పాల్గొనడానికి. ప్రజలకూ శాస్త్రజ్ఞులు నూతన మార్గాన్వేషణకూ చేదోడు వాదోడుగా ఉండాలని ఆమె అన్నారు

రాజకీయ చేతల సిద్ధాంతాలపై వైజ్ఞానిక శాస్త్ర ప్రభావం కానడమనేది ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నది. పాలనా నిర్వాహకులు దీనినిబట్టి విధానాలను రూపొందించుకుంటారు. మన దేశంలో ఆరంగాలమధ్య ఇంకా పూర్తిగా సమన్వయం సాధించలేదనీ ఆమె చెప్పారు.

మనదేశ రాజకీయాలు దారిద్ర్యానికి సంబంధించిన వేనన్నివనరులు లేక అసలు అభివృద్ధి పథకాలకే పరిమితులు ఏర్పడ్డాయనీ ఆమె అన్నారు.

స్వాతంత్ర్యం లభించిన నాటి నుండి అభివృద్ధి సాధించినప్పటికీ, విదేశదురాక్రమణ విదేశ సహాయం నిలిపివేత. అనావృష్టి పరిస్థితి వల్ల మన ఇబ్బందులు అధికమైనాయని ప్రధాని చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ డి.యస్.రెడ్డి అంతకుముందు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

భారతీయ శాస్త్రజ్ఞుల సంఘ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ ఎ. కె. సాహు ప్రతినిధులను పరిచయంచేసారు. స్థానిక సంఘ కార్యదర్శి ప్రొఫెసర్ ఎస్. వి. మహాలింగరావు వందన సమర్పణ చేసారు.

## బహిరంగసభలో ప్రధాని ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ ప్రధానికి స్వాగతం పలుకుతూ గతంలో అత్యధిక సంఖ్యలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించుకొన్నందుకు హైదరాబాద్ నగరం గర్విస్తున్నదని చెప్పారు. జనరల్ ఎన్నికలను అవకాశంగా నిసుకొని వివిధ వక్రీకృత రూపాలలో ప్రత్యక్షమవుతున్న మతవాదశక్తులపట్లజాగరూకులై మెలగాలని ఆయన ప్రజలకువిజ్ఞప్తి చేశారు. గతంలోలాగే ఈసారికూడా ప్రజలు ఈ శక్తుల బారినుండి తప్పుకొని కాంగ్రెసును గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

నగరంలోని పదకొండుగురు అసెంబ్లీ స్థానాల కాంగ్రెసు అభ్యర్థులు. ఇరువురు లోక్‌సభ స్థానాల కాంగ్రెస్ అభ్యర్థులు ప్రధానికి పూలమాలలు వేశారు.

శ్రీ ముద్దం రామానుజాచార్యులు
ప్రొప్రైటర్: శ్రీ రామానుజాస్వీట్స్
తుకారాం గేట్, హైదరాబాద్
ఫోన్: 43200
తేది 1-1-1967 ఆదివారము తెల్లవారుజామున 8-15 గంటలకు మమ్ముల సుఖసారమును ముంచి పరమపదించిన వారని తెలుపుటకు చింతిలుచున్నాము. శ్రీవారి దహన సంస్కారమునకు వచ్చిన వారందరకు మా కృతజ్ఞత పూర్వక వందనములు.
ఇట్లు
ముద్దం నారాయణస్వామి
మంచలగూడా శ్రీరామానుజనిలయం
హైదరాబాదు
(B.A.P.)

బ్రహ్మాండమైన నాటక ప్రదర్శనము
40 మంది నటవరంతో
హైద్రాబాద్ గాంధీభవన్‌లో
5-1-67 రాత్రి 10 గం॥ లకు గురువారం
కురుక్షేత్రం (మయసభతో ప్రారంభం)
నటవరులు
శ్రీ కె. రఘురామయ్య, పద్మశ్రీ అంజనేయరాజు, టి. శ్రీనివాసరావు, కె. నాగేశ్వరరావు పిఠాపురం (సినీ ప్లేబాక్) కలవరు. గుడిమెట్ల, నేమివరపు, యస్. వి. యల్. ఆచంట, అబ్బూరి, షేక్ చినమీరా, శ్రీమతి పూర్ణిమాదేవి.
రేట్లు 10-00, 5-00, 3-00, 2-00
టిక్కెట్లు దొరుకుచోటు
1. వసంతరావు వెంబరువారి 2-1-67 నుండి మైమార్ కేఫ్ (దానయ్యగారి పావు). బృందావన్ హోటల్ (ఫోన్: 44581) నవయుగ హోటల్ (ఫోన్ 44404). అంబిస్ కేఫ్ (బాంబల్లి స్టేషన్ రోడ్ - సికింద్రాబాద్ ఆనందభవన్ (ఫోన్: 72722) నాటకం రోజు హాలువద్ద టిక్కెట్లు అమ్మబడును.
(మేనేజింగు కమిటీ)

పొంగిలే పండుగకు క్రొత్త సరుకులు
NN ELECTRICAL
ESTD 1914
నీలకంఠం నర్సిములు
బట్టల దుకాణం
సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఫోన్: 41907

శుక్రవారం 6-1-1967న
2-30 గంటలకు మ్యాటినీతో ప్రారంభం
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి
మనుషులు మమతలు
(పెద్దలకు మాత్రమే)
నిర్మాత: ఎ. వి. సుబ్బారావు
దర్శకత్వం ప్రత్యగాత్మ